

2లో...



## ముఖ్యమంత్రి అల్పాహారం పథకాన్ని ప్రారంభించిన మంత్రి పువ్వాడ

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శనివారం 07, అక్టోబర్ 2023 16 పేజీలు



2 లో..

# దర్యాప్తు సంస్థల.. నిఘా!



**ఎన్నికల్లో డబ్బు, మద్యం పంపిణీ అరికట్టేందుకు చర్యలు**

**దర్యాప్తు సంస్థలకు ఎన్నికల కమిషన్ సూచన**

**రాష్ట్రంలో ముగిసిన ఎన్నికల కమిషన్ బృంద పర్యటన**

ప్రభాతవార్త, ఖమ్మం

రాష్ట్రశాసనసభ ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ త్వరలో జారీ కానుంది. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల కమిషన్ బృందం రాష్ట్రంలో మూడు రోజుల పాటు చేసిన పర్యటన సైతం ముగిసింది. రాజకీయ పార్టీల నాయకులు దర్యాప్తు సంస్థలు కలెక్టర్లు, అధికారులతో వరుస సమావేశాలు నిర్వహించి ఎన్నికల నిర్వహణకు సంబంధించి పలు సూచనలు చేశారు. దర్యాప్తు సంస్థలకు సూచనలు చేస్తూనే రాజకీయపక్షాల నాయకులు చేసిన విన్నపాలను పరిగణలోకి తీసుకొని స్పందించారు. ఎన్నికల కమిషన్



2వ పేజీలో...

# ఖమ్మంలో జరిగిన అభివృద్ధిని ఎవ్వరూ .. కాదనలేరు

**మీ కోసం మీ అభివృద్ధి కోసమే అహర్నిశలు పని చేశా**

**జరిగిన అభివృద్ధి చూసి ఓటు వేయండి**

**బీఆర్ఎస్ ప్రభుత్వంను మళ్ళీ గెలిపించాలి**

**మరింత అభివృద్ధి చేస్తా : మంత్రి పువ్వాడ**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మంలో జరిగిన అభివృద్ధి ఎవ్వరూ కాదనలేరని, ప్రతిపక్షాలకు కూడా ఆ విషయం తెలుసని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఖమ్మం నగరం 41వ డివిజన్‌లో శుక్రవారం మున్నూరు కాపుల ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పాల్గొని మాట్లాడుతూ.. మీ కోసం మీ అభివృద్ధి కోసమే అహర్నిశలు పని చేశామని, ఇక ముందు కూడా చేస్తామని, ప్రజల కోరిక మేరకు ప్రతి గల్లీలో రోడ్లు వెతికి వెతికి వేసామని, ఇప్పటికి వరకు గడిచిన 65 ఏళ్లలో కనీసం రూ.100 కోట్లు ఒకేసారి ఎవరైనా తెచ్చారా అని, ఖమ్మం నగరంలో కనీస సదుపాయాలు ఎందుకు కల్పించ లేకపోయారా అని ప్రశ్నించారు. ఇక్కడ జరిగిన అభివృద్ధి చూసి ఓటు వేయండని, బీఆర్ఎస్ ప్రభుత్వంను మళ్ళీ గెలిపించాలని, మీ కోరిక మేరకు మరింత అభివృద్ధి చేసి మీకు అందిస్తామని పేర్కొన్నారు.

# మేమంతా.. మీ వెంటే

## తుమ్మలకు టిడిపి భరోసా



అశ్వారావుపేట-ప్రభాతవార్త

ఎట్టాంటి తెలుగుదేశం ఎట్టా ఐపోయిందో. కాలం ఎప్పుడూ ఓలా ఉండదని తెలుసుగానీ.,ఈ నియోజకవర్గంలో 2018 ఎన్నికల దాకా దేదీప్యమానంగా వెలిగిపోయిన బాబుపార్టీ ఈరోజున ఇంతిలా కొడిగట్టుకు పోవడం నిజంగా విడ్డూరమే. నాటి ఎన్నికల్లో మెచ్చా నాగేశ్వరరావు కాంగ్రెస్ ఆసరాతో సైకిల్ గుర్తుమీద విజయం సాధించి.., తర్వాత నేటి బిఆర్ఎస్‌లో కలిసిపోయారు. ఒకరకంగా

**పేట నియోజకవర్గంలో దేశంకు బీటలు**

**బిఆర్ఎస్ అసమ్మతిపైనా నజర్**

**ఓ మండలాధ్యక్షుడి ఆవేదనపై ఆరా**



2 లో..



16లో..

## ఎక్సైజ్ శాఖ తనిఖీలు

**-భారీ ఎత్తున గంజాయి స్వాధీనం**

**-పలువురు అరెస్టు**



9లో...

## అసంపూర్తిగా ఉన్న గృహాలను త్వరితగతిన రిపేర్లు చేయించాలి

-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్



## పౌష్టికాహార లోపాన్ని తగ్గించేందుకు

# సీఎం అల్పాహార పథకం

-భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రారంభించిన ఎమ్మెల్యే వనమా, కలెక్టర్ ప్రియాంక ఆల

8లో...

# దర్యాప్తు సంస్థల నిఘా

(మొదటి పేజీ తరువాయి..)

బృందం రాష్ట్ర పర్యటన ముగిసిన నేపథ్యంలో త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించే అవకాశాలు కన్పిస్తున్నట్లు రాజకీయ పార్టీలు అభిప్రాయపడుతున్నాయి. కేంద్ర ఎన్నికల కమిషన్ సభ్యుల సూచన మేరకు దర్యాప్తు సంస్థలు ఎన్నికల్లో నిఘా పెంచనున్నాయి. డబ్బు, మద్యం పంపిణీని అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసురోనున్నారు. ఎన్నికల్లో ఎలాంటి అక్రమాలకు పాల్పడ్డ డబ్బు, మద్యం పంపిణీ చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోనున్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో అధికార పార్టీ నాయకులు డబ్బు విపరీతంగా పంపిణీ చేశారని మద్యం ఏరులై పారిందని అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని కాంగ్రెస్‌పార్టీతో పాటు పలు పార్టీల నాయకులు ఎన్నికల కమిషన్ సభ్యుల దృష్టికి తీసుకెళ్లగా వారు స్పందించారు. స్వేచ్ఛయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలని సూచించారు. జాతీయ, రాష్ట్ర స్థాయి రాజకీయ పార్టీల నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఎన్నికల కమిషన్ సభ్యులు విడివిడి అభిప్రాయాలు సేకరించారు. ఆ తరువాతనే స్పందించి ఎన్నికలు పకడ్బందీగా, ప్రశాంతంగా జరిగేందుకు ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా చేయాల్సిన కార్యక్రమాలను కమిషన్ సభ్యులు దర్యాప్తు సంస్థల అధికారులకు వివరించారు. కేంద్ర బలగాలను కూడా జరగబోయే ఎన్నికల్లో రాష్ట్రానికి రప్పించి సజావుగా ఎన్నికలు జరిపించాలని బిజెపి నాయకులు ఎన్నికల సంఘం సభ్యులకు విన్నవించినట్లు ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. గంజాయి సరఫరాను అరికట్టడంలో ఉక్కుపాదం మోపాలని నాయకులు విన్నవించారు. దీంతో పోలీసుశాఖ , ఎక్సైజ్, సెంట్రల్ బోర్డు ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్, ఫైనాన్షియల్ ఇంటలిజెన్స్, ఆర్‌బిఐ, కస్టమ్స్, తదితర శాఖల అధికారులు ఇక నుంచి గట్టి నిఘా ఉంచనున్నారు. ఎన్నికల మార్గదర్శకాలకు అనుగుణంగా నడుచుకోక పోతే అధికారులు అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోనున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహించకుండా విధులను చిత్తశుద్ధితో నిర్వహించి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ఎన్నికల యంతాంగం దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ నెల 4న ఓటర్ల తుది జాబితాలను కూడా రాష్ట్ర వ్యాప్తంగా ప్రకటించారు. వివిధ రాజకీయ పార్టీలు జరగబోయే ఎన్నికలను ఈసారి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. హ్యాట్రిక్ సాధించేందకు బిఆర్ఎస్, తెలంగాణ ఇచ్చామంటూ కాంగ్రెస్,డబుల్ ఇంజన్ సర్కారుతోనే దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని బిజెపిలు అధికారం లోకి రావాలని సర్వశక్తులు ఒడ్డుతున్నాయి. ప్రయత్నాలు ఎంత మేరకు సఫలీకృతమవుతాయో ప్రజలు ఎవరిని ఆశీర్వాదిస్తారో వేచి చూడాలి. వివిద రాజకీయ పక్షాలు ఎన్నికలను చాలెంజ్‌గా తీసుకొని అధిఆకరం చేజేక్కించుకోవాలనే పట్టుదలతో ఉండడంతో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోక తప్పదు. అందుకే ఇప్పటి నుంచే దర్యాప్తు సంస్థలను ఎలర్ట్ చేస్తున్నారు. ఈసారి ఎన్నికల్లో మద్యం, డబ్బు ప్రభావం తీవ్రంగా ఉంటుందనే ప్రచారం కొంతకాలంగా జరుగుతోంది. అక్కడక్కడ చర్చించుకోవడం సర్వసాధారణమైంది. ప్రజాసంక్షేమం, గ్రామాల అభివృద్ధి అటుంచితే డబ్బు, మద్యంతో ఓటర్లను ప్రలోభాలకు గురిచేసి ఓట్లు దండుకోవాలనే ఆలోచనలో పలు రాజకీయ పార్టీలు ఉన్న నేపథ్యంలో దర్యాప్తు సంస్థల నిఘా మరింత పెరగనుంది. కాగా జరగబోయే ఎన్నికల్లో ఈసారి 80 సంవత్సరాలు దాటిన వారు ఇంటి నుంచి ఓట్లు వేసుకునే అవకాశం ఎన్నికల సంఘం కల్పించింది. ఏది ఏమైనప్పటికీ మరో నాలుగైదు రోజుల్లో ఎన్నికల హీట్ మరింత పెరగనుంది.

# మేమంతా మీవెంటే

(మొదటి పేజీ తరువాయి..)

చెప్పాలంటే ఈ పర్యవసానం ఇక్కడి టిడిపిలో నిస్సత్తువ నింపింది. అయినా కంట్రం స్వామి లాంటి నాయకుడు పార్టీని నడుపుతూ వస్తున్నారు. తెలుగుదేశమంటే ఇష్టపడే వారంతా ప్రస్తుత ఎన్నికల్లో ఎలాగైనా ఏదోఓతీరం చేర్చాలని ఆరాటపడ్డారు. ఆమేరకు కొంతకాలంగా అవశేష పార్టీని ఉత్సాహపరిచేందుకు ప్రయతిస్తున్నారు. కాంగ్రెస్-బిఆర్ఎస్ లు దెబ్బలాడుకుంటే మధ్యలో పసుపు రంగు లబ్ధిపొందుతుందని.,ఎలాగూ పొరుగు హద్దులు దాటి కాస్తో కూస్తో దుడ్డుకూడా తోడవుతుందని ఆశించారు. కానీ వీళ్ళ ఆశలు అడియాశలైనట్లే. ఇందుకు రెండు ప్రధాన కారణాలున్నాయి. మొదటిదేమో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్‌లో చేరిపోవడం. అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఈ పర్యవసానం టిడిపికి ఆశనిపాతమై కూర్చుంది. గడచిన వారం పదిరోజులుగా ఆయన తనకనుకూలంగా క్యాడర్‌ని సంఘటితం చేస్తున్నారు. అన్నిమండలాలనుంచి సాగుతున్న సమీకరణ ప్రతిష్మాత్మకంగా ఉన్నది. దీంతో ఇప్పటిదాకా తెలుగుదేశాన్ని అంటిపెట్టుకుని ఉన్న ప్రధానగణమంతా తుమ్మలకు భరోసా ఇచ్చారు. మొన్నీమధ్యన గండుగులపల్లిలో వీరందరినీ సమావేశపరచి వారి అభిప్రాయాలను కోరారు. "మేమంతా మీవెంటే.,మాకేదైనా అవసరమొస్తే గబుక్కున చెప్పుకోవడానికి మీ లాంటి మనిషి కావాలి" అంటూ టిడిపి క్యాడర్ మాజీ మంత్రివర్యులకు మాటిచ్చేసింది. ఐతే ఈ పార్టీతరఫున నిలబడి పోరాడేందుకు కట్రం స్వామి చాలారోజులుగా గ్రౌండ్‌వర్క్ చేశారు. ఆయన తన స్థోమతకు మించి ఆర్థికంగా చాలా వెచ్చించి శ్రమించారు. ఈయనకు కూడా నియోజకవర్గంలో కా్యడర్ చాలా ఉంది. కానీ రాష్ట్ర పార్టీ బిఫాం ఇచ్చే దశలో నిర్ణయాలు ఎలా ఉంటాయో చెప్పలేం. దీనికితోడు ఆంధ్రా నుంచి డబ్బు వచ్చే పరిస్థితి కనిపించడంలేదు. ఒక వేళ మొండిగా బరిలో ఉన్నా తుమ్మల పార్టీ మొత్తాన్నీ ఖాళీ చేసేసినట్లేనని ఆయన అనుచరగణం ప్రచారం చేస్తున్నది.

### బిఆర్ఎస్ అసమ్మతిపై నజర్ :

తుమ్మల ప్రభావం తెలుగుదేశంతో పాటు.,అధికార బిఆర్ఎస్ పైనా పడుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. ఇందుకోసం ఒక రహస్య కార్యాచరణ నడుస్తున్నట్లు అత్యంత విశ్వసనీయంగా తెలిసింది. వీరి టార్గెట్స్ గమనిస్తే చాలా ఆసక్తిని కలిగిస్తున్నాయి. నియోజకవర్గంలోని ప్రతీ మండలంలో ప్రస్తుతం ప్రగతిలో ఉన్న గవర్నమెంట్ వర్కులెన్ని ? వీటిని చేజిక్కించుకున్నదెవరు ? ఇలాంటి డబ్బంతా ప్రతీ మండలంలో కేవలం ఒకరిద్దరు ద్వితీయ శ్రేణి లీడర్ల జేబుల్లోనే కేంద్రీకృతమవుతున్నందున తత్తిమా క్యాడర్‌లో అసమ్మతి ఏ మేరకు పేరుకున్నది ? ఇలాంటి వారి జాబితా ను తయారుచేసి వారిని తమవైపు మళ్ళించుకునేందుకు ప్రాజెక్ట్ వర్క్ సిద్ధమవుతున్నది. ప్రధానంగా అశ్వారావుపేట మండలంలో ఇద్దరు ద్వితీయ శ్రేణి లీడర్లమీద బిఆర్ఎస్ నిప్పులు చెరుగుతున్నట్లు నివేదిక తయారయిందట. మండలంలో వచ్చే ప్రతీ కాంట్రాక్టు పనినీ.,ఈ ద్వయం హస్తగతం చేసుకుంటున్నదని, దీనివల్ల పార్టీ మొత్తం నిర్వీర్యమవుతున్నదని, ఈవిషయాలేవీ ఎంఎల్ఏ దాకా చేరనీయకుండా అంతా బ్రహ్మాండంగా ఉన్నదంటూ ఇదే కాంట్రాక్టర్లు అక్కడా అడ్డుగా నిలబడిపోతున్నారని, ఇలాంటి ఒక ప్రధాన అంశం కూడా కాంగ్రెస్ వద్ద నలుగుతున్నది. ఒక మండలాధ్యక్షుణ్ణి అనుక్షణం ఈ ఇద్దరూ అవమానపరుస్తూ, కనీసం రూపాయి కాంట్రాక్టు పని కూడా ఆయనకు రానీయకుండా పావులు కదుపుతూ నానా అవస్థలపాలు చేస్తున్నారని, బలమైన సామాజిక వర్గం గుర్రుగా ఉన్నదని, సమయం కోసం ఎదరుచూస్తున్నదని, ఇలాంటి వార్తలు వెలువడుతున్నాయి. నిజమెంతో తెలియదు కానీ, రూ.2కోట్ల పైబడిన కాంట్రాక్టు పనులను కూడా (ఇరిగేషన్) ఒక పథకం ప్రకారం వీళ్ళిద్దరే పీకేస్తున్నారని, కేవలం ఈ ద్వయం వల్ల మండలంలో అధికార పార్టీకి తీవ్రస్థాయిలో నష్టం వాటిల్లబోతున్నదనే కోణంలో కాంగ్రెస్ అధ్యయన కమిటీ ఓ డాక్యుమెంట్ తయారుచేసినట్లు తెలిసింది. ఆ ఎంపిపితో ఇప్పటికే రహస్య మంతనాలు కూడా సాగించేందుకు యత్నించినట్లు ధృవపడని వార్తల ద్వారా తెలుస్తున్నది. కాంగ్రెస్‌లోని కొందరు హైద్రాబాద్ స్థాయి పార్టీ ప్రముఖుల ద్వారా అందిన ఈ సమాచారం ఎంతవరకూ నిజమో క్షేత్ర స్థాయిలో సరిపోల్చుకోవాల్సి ఉన్నది. ఒకవేళ ఇదే నిజమైతే అశ్వారావుపేటలోని ఆ ఇద్దరితో పాటు, నియోజకవర్గంలోని మిగిలిన మండలాల్లో కూడా అధికార పార్టీ అత్యవసరంగా దిద్దుబాటు చర్యలు చేపట్టకుండా.,అంతా బ్రహ్మాండమనుకుంటే.., ఇంతే సంగతులు చిత్తగించవలెను. కేవలం ఒకరిద్దరిని కోటీశ్వరుల్ని చేస్తారో.,పార్టీని నిలబెట్టుకుంటారో వాళ్ళే తేల్చుకోవాల్సి ఉంటుంది. అది పూర్తిగా వారి వ్యక్తిగత అంశం.

# సైబర్‌నేరాల కట్టడికి చర్యలు

## సైబర్ క్రైమ్ ఎసిపి శంకర్

**ఖమ్మం క్రైమ్, అక్టోబర్ 06 :**

సమాజంలో రోజురోజుకు సైబర్ మోసగాళ్లవల్ల ప్రజలు నష్టపోతున్నారని విజృంభిస్తున్న సైబర్‌నేరాల కట్టడికి చర్యలు తీసుకోవాలని సైబర్ క్రైమ్ ఎసిపి శంకర్ కోరారు. పోలీస్ కమీషనర్ విష్ణు యస్ వారియర్ ఆదేశాల మేరకు నగరంలోని మహిళా డిగ్రీ పిజీ కళాశాలలో శుక్రవారం  సైబర్ నేరాలు, సైబర్ జాగృతిపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ తరహా నేరాల్లో మనుషులు కనిపించరని వారి గొంతు వినిపించదని కానీ మోసాలు జరిగిపోతుంటాయన్నారు. సాంకేతిక పరిజ్ఞానం తో అమాయకులు బలవుతున్నారని అనుకూలంగా మార్చుకొని బురిడీ కొట్టిస్తూ రకరకాల నేరాలకు పాల్పడుతున్నారని వివరించారు. ఫోన్ల రహస్య సమాచారాన్ని తస్కరిస్తు ఖాతాల్లోని డబ్బులు దోచుకోవడమేకాకుండా ఏదో ఆశ చూపి వల వేస్తుంటారని అలాంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ నేరాలను అడ్డుకోవడానికి సైబర్‌క్రైమ్ టోల్‌ఫ్రీ నెంబరు 1930 కేంద్రానికి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కేంద్రం 24/7 కాల్‌సెంటర్ కి వచ్చే కాల్స్‌ను మానేజ్ చేస్తూ అత్యాధునిక టెక్నాలజీ సాఫ్ట్‌వేర్‌ను పోలీసులు ఉపయోగిస్తారని వివరించారు. దీనిద్వారా ఆయా బ్యాంక్‌ల రిస్క్ మేనేజ్‌మెంట్ టీమ్‌లు అనుసంధానమై సైబర్‌నేరాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి తమవైపునుండి రక్షణ చర్యలు తీసుకోవడానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ నరసింహారావు, ఎస్సై రంజిత్‌కుమార్, కళాశాల ప్రిన్సిపల్ పద్మావతి కూడా పాల్గొన్నారు.

# కుట్టు మిషన్‌లు పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఖమ్మం నగరం పోలియో హోం నందు శ్రీ మిత్రా ఫౌండేషన్, ఎన్‌ఆర్ఐ వారి సహకారంతో సమకూర్చిన కుట్టు మిషన్‌లను మంత్రి పువ్వాడ చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలకు స్వయం ఉపాధి టైలరింగ్‌లో శిక్షణ ఇచ్చి శిక్షణ పత్రాలు, కుట్టు మిషన్‌లు అందజేయడం పట్ల మంత్రి పువ్వాడ ఫౌండేషన్ ప్రతినిధులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కుటుంబ పోషణలో భాగంగా మహిళ తన కాళ్ళ మీద నిలబడే విధంగా ఈ స్వయం ఉపాధి ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. మహిళలు ఆర్థికాభివృద్ధి సదించేందుకు ముందు వారికి అవకాశాలు కల్పించాల్సిన అవసరం అందన్నారు. కుటుంబంలో భర్తకు చేదోడు వాదోడుగా ఉండేందుకు టైలరింగ్ మంచి ఉపాధి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, ఫౌండేషన్ చైర్మన్ కురువెళ్ల ప్రవీణ్, కార్పొరేటర్ కమర్తపు మురళీ, పగడాల నాగరాజు, ఎన్‌ఆర్ఐ ఫౌండేషన్ ప్రతినిధి బయ్యన బాబు, బండి నాగేశ్వరరావు, సాగర్, సీతీరాం బాబు, చెరుకూరి యుగంధర్, అత్కురి రామారావు, పీవీ శ్రీనివాస్, చరుగుండ్ల రవి, నగేష్, శ్రీనివాస్, రెహమాన్, సురేష్, నాగరాజు, అనిల్, మనోహర్, సురేష్, నాగలక్ష్మి, కవిత, రాధమ్మ, అఫ్జల్ భీ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో జరిగిన అభివృద్ధిని ఎవ్వరూ కాదనలేరు

(మొదటి పేజీ తరువాయి..)

ఈ సందర్భంగా పారా నాగేశ్వరరావు పుట్టిన రోజు సందర్భంగా జన్మదిన కేక్‌ను కట్ చేశారు. వారికి మంత్రి పువ్వాడ, వద్దిరాజు కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమ్మేళనంలో మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, పారా శ్రీనివాస్, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, వర్తక సంఘం చైర్మన్ కొప్పు నరేష్‌కుమార్, జాబిశెట్టి శ్రీనివాసరావు, పొన్నం వెంకటేశ్వర్లు, కొప్పు నరేష్‌కుమార్, రామిశెట్టి రమేష్, ఆర్‌వీఎస్ సాగర్, గౌతమ్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి అల్పాహారం పథకాన్ని ప్రారంభించిన మంత్రి పువ్వాడ

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

రాష్ట్రంలో విద్యావ్యవస్థను బలోపేతం చేసే దిశగా కేసీఆర్ సర్కారు దసరా కనుకగా నేటి నుండి మరో వినూత్న పథకానికి శ్రీకారం చుట్టిందని, ప్రజా సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా నిలువనుందని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉదయం ముఖ్యమంత్రి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి అల్పాహారం పథకాన్ని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శుక్రవారం ఖమ్మం జిల్లా కేంద్రం రోటరీ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో లాంఛనంగా ప్రారంభించారు. మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభిలతో కలిసి ఈ పథకాన్ని ప్రారంభించి చిన్నారులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. ప్రభుత్వం ఇప్పటికే ఉదయం వేళల్లో రాగిజావను అందిస్తుండగా, మధ్యాహ్న భోజనాన్ని గుడ్డుతో పాటు అందిస్తున్నామన్నారు. ఈ రెండింటికి మధ్యలో ఇకపై అల్పాహారంగా కిచిడీ, పొంగల్, ఉప్మా వంటి వాటిని విద్యార్థులకు అందించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించడం మంచి విషయం అన్నారు. అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్న, ఉన్నత పాఠశాలల్లోని అన్ని స్థాయిల విద్యార్థులకు ఈ అల్పాహారాన్ని ఇక నుండి ప్రతిరోజు ఇవ్వనున్నామని చెప్పారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించిందని, అందుకుగాను బడ్జెట్‌లో అధిక నిధులు విడుదల చేస్తూ విద్యా ప్రమాణాలను ఉన్నతస్థాయికి తీసుకెళ్ళిందన్నారు. ఒకప్పుడు పాఠశాలలో రేకుల షెడ్‌ల కింద వంట, దొడ్డు బియ్యంతో భోజనం, సరైన వ్యవస్థ లేక, అరకొర నిధులు, నిర్వహన లోపం ఇలా అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడిన ఘటనలు చూశామని, కానీ నేడు ఆ పరిస్థితులను అధిగమించి ప్రతి పాఠశాలలో ప్రత్యేక కిచెన్ గదులు, నిధులు, బియ్యం నిల్వలు అందుబాటులో ఉన్నాయన్నారు. అందుకే కేసీఆర్ ఉన్నతంగా ఆలోచించి విద్యా యొక్క అవశ్యకతను ప్రథమ కర్తవ్యంగా తీసుకొని మన ఊరు మన బడి, మన బస్తీ మన బడి పథకాన్ని రూపొందించి దశల వారీగా అన్ని ప్రభుత్వం పాఠశాలలో కార్పొరేట్‌కు ధీటుగా అన్ని వసతులు, సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలను ప్రారంభించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ విజయ్‌కుమార్, డీఈఓ సోమ శేఖర్ శర్మ, ఎంఈఓ శ్రీనివాస్, కార్పొరేటర్ జాన్ భీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బిసి బంధు చెక్కులు పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



బీఆర్ఎస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపుతోందని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని భక్త రామదాసు కళాక్షేత్రం నందు బీసీ బంధు పథకం ద్వారా మంజూరైన 300 మంది లబ్ధిదారులకు రూ.3కోట్ల విలువ చేసే చెక్కులను మంత్రి పువ్వాడ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ.. అంతరించి పోతున్న కులవృత్తులకు జీవం పోయాలనే ముఖ్య ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ప్రతి కుటుంబానికి వంద శాతం సబ్సిడీతో రూ.లక్ష సాయం అందిచెందుకు బీసీ బంధు పథకం ప్రవేశ పెట్టారని తెలిపారు. కులవృత్తులకు జీవం పోయడంతో పాటుగా ప్రతి కార్మికుడు, కార్మికుడిగా మిగిలి పోకుండా యజమాని కావాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ నిరుపేద కుటుంబాలకు బీసీ బంధు పథకం ద్వారా రూ.లక్ష ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు. అన్ని వర్గాలకు అనేక సంక్షమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నేడు అందిస్తున్నదని అన్నారు. కులవృత్తులు, చేతివృత్తులకు ఆపన్న హస్తం అందించి ఆదుకుంటున్న ఏకైక సీఎం కేసీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రంమలో బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి జ్యోతి, మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, ఏఎంసీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, కార్పొరేటర్లు మక్బూల్, బుర్రి వెంకట్ కుమార్, గజ్జెల లక్ష్మీ, దోన్వాన్ సరస్వతి, ముక్కాల కమల, పసుమర్తి రాంమోహన్, పాకాలపాటి విజయ నిర్మల, రావూరి కరుణ, బుడిగంశ్రీనివాస్, దాదే అమృతమ్మ, చిరుమామిళ్ళ లక్ష్మీ, దండా జ్యోతిరెడ్డి, నిరీషా రెడ్డి, మందడపు లక్ష్మీ, దనాల రాధ, కురాకుల వలరాజ్, మేతారపు శ్రావణి, రఘునాధపాలెం మండల జడ్పీటీసీ ప్రియాంక, వైస్ ఎంపీపీ గుత్తా రవి, సర్పంచ్‌లు మాదంశెట్టి హరి ప్రసాద్, మెంటెం రామారావు, ప్రదీప్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హెల్ సెంటర్‌లో వైద్యులను నియమించాలి





చర్ల, ప్రభాతవార్త :

చర్ల మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ) వెంటనే వైద్యులను నియమించాలని యూత్ కాంగ్రెస్ డివిజన్ సెక్రటరి మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ శిరిపురపు శివరామకృష్ణ (శివ) బోరా పెద్దిరాజు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు చీమలమర్రి మురళి నేతృత్వంలో శుక్రవారం సీహెచ్‌సీని సందర్శించి అక్కడ రోగులకు అందుతున్న వైద్య చికిత్సలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హస్పిటల్ సమస్యలపై వారు మాట్లాడారు. పేరుకే సీహశ్రీచ్‌సీ హస్పిటల్ చర్లలో ఉందని, అది ఏ మాత్రం ప్రజలకు ఉపయోగపడడం లేదని, సీహెచ్‌సీలో గైనకాలజీ పిడియాట్రిషన్ ఎనస్తిషియా డాక్టర్ ఉండాల్సి ఉండగా కేవలం ఓ ఇద్దరు స్టాఫ్ నర్స్‌లు ఉన్నారని అన్నారు. అదేవిధంగా డెంటీస్ట్ డాక్టర్‌తో వైద్య చికిత్సలు నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. ఏజెన్సీ ప్రజల ఆరోగ్యం పట్ల తెలంగాణ ప్రభుత్వం ఏ మాత్రం శ్రద్ధ ఉందో అర్థం అవుతుందని అన్నారు. వైద్యరంగానికి వందల కోట్లు ఖర్చు పెడుతున్నామని చెప్తున్న అధికార పార్టీ మన్యం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎందుకు స్పందిచడం లేదన్నారు. స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు తమ ప్రభుత్వం గురించి గొప్పలు చెప్పుకోవడం మానేసి ఈ ప్రాంత ప్రజలు పడుతున్న ఇబ్బందులపై స్పందించి తమ ప్రభుత్వంలో చలనం తీసుకోవాలన కోరారు. అనంతరం సీహెచ్‌సీలో నెలకొన్న సమస్యలపై ఎమ్మెల్యే పొదెం వీరయ్యను క్యాంపు కార్యాలయంలో కలిసి సీహెచ్‌సీ సమస్యపై ఆయనతో మాట్లాడారు. దీంతో స్పదించిన ఆయన చర్లలోని సీహెచ్‌సీ సమస్యపై ఆయనతో మాట్లాడారు. చర్లలోని సీహెచ్‌సీ హస్పిటల్‌లో ఎంబీబీఎస్ డాక్టర్‌ను తక్షణమే నియమించాలని డీఎం అండ్ హెచ్‌వో శిరీషను కోరారు. త్వరలోనే చర్లలో ఎంబీబీఎస్ డాక్టర్‌ను నియమించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ నాయకులు పురుషోత్తం, కడెం లోహిత్, యాలం రమేష్, వేల్పూరి కార్తీక్‌లు ఉన్నారు.

# ది హండ్రెడ్ లీగ్ రెండవ అంతర్‌రాష్ట క్రికెట్ టోర్నమెంట్ బ్రోచర్ ఆవిష్కరణ



చర్ల, ప్రభాతవార్త :

ఈ నెల 15వ తేదీన నుండి గండికోట మైదానంలో ప్రారంభమయ్యే ది హండ్రెడ్ లీగ్ రెండవ అంతర్‌రాష్ట్ర మెగా క్రికెట్ టోర్నమంట్‌కు సంబంధించిన బ్రోచర్‌ను చర్ల సీఐ బీ.రాజగోపాల్, తహసిల్దార్ రంగు రమేష్, ఎంపీడీవో గద్దల రవీంద్రప్రసాద్, చర్ల ఎస్సైలు టీవీఆర్ సూరి, నర్సిరెడ్డిల చేతులమీదుగా టోర్నమెంట్ నిర్వహకులు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చర్ల పంచాయతీ కార్యదర్శి కే.కృష్ణ, ఎంపీపీ గీద కోదండరామయ్య, సర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చీమలమర్రి మురళీకృష్ణ, దేవభక్తుని రామకృష్ణ (ఆర్కే), రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి రామాంజనేయులు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సోయం రాజారావు, దొడ్డి తాతారావు, సీపీయం మండల కార్యదర్శి కారం నరేష్, బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షుడు కూరపాటి వీర్రాజు, సీపీయం నాయకులు మచ్చా రామారావు, బాలాజీ, టీఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు తోడుమల్ల వరప్రసాద్, పలువురు ప్రముఖులు, చర్ల ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌గా మిల్టన్

భద్రాచలం, ప్రభాతవార్త :



కమీషనరేట్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలంకు ప్రిన్సిపాల్‌గా డా.కే.జాన్‌మిల్టన్ పదోన్నతి పొందారు. ఈయన గతంలో ఖమ్మం ఎస్ఆర్‌బీజీఎన్ఆర్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ హిస్టరీగా పనిచేశారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు, నూతన ప్రిన్సిపల్‌కు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.

## ఆర్ఐటీఐలో సర్టిఫికేట్‌ల ప్రధానోత్సవం



బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

మండలంలోని ఆర్ఐటీఐ కృష్ణసాగర్‌లో సర్టిఫికేట్‌ల ప్రధానోత్సవం కార్యక్రమం శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఫిమా కెమ్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ లక్ష్మీపురం యూనిట్ హెడ్ జీ.రఘుకుమార్ ఐటిఐ పూర్తిచేసిన అభ్యర్థులు భవిష్యత్తులో ఏమి చదవాల్లో, అప్రెంటిషిప్ ఎలా చేయాలో తెలియజేశారు. ఆర్ఐటీఐ కోర్సు ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు ఉన్నాయని తెలియజేశారు. సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా (12) సీలింగ్ ఫాన్స్, (2) టీచింగ్ బోర్డులను ఈ సంస్థకు బహూకరించారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక సిబ్బంది, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారని, ప్రధానాచార్యులు డీ.చంద్రమోహన్ తెలియజేశారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి పథకం అమలు చేయాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

అర్హులైన ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి పథకం ద్వారా ఇల్లు నిర్మించి ఇవ్వాలని, పర్ణశాల గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న సీతానగరం గ్రామానికి చెందిన మహిళలు స్థానిక సర్పంచ్ తెల్లం వరలక్ష్మికు శుక్రవారం ఒక వినతిపత్రం సమర్పించారు. గోదావరి వరదల సమయంలో పరివాహక ప్రాంత గ్రామాల ప్రజలు పక్కా ఇల్లులు లేక అనేక అవస్థలు పడుతున్నారని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. అందుకు స్పందించిన పర్ణశాల గ్రామపంచాయతీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి గృహలక్ష్మి పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి గృహాలు మంజూరు అయ్యేలా ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్తానని, గృహాలు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని మహిళలకు ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీతానగరం గ్రామ మహిళలు ఈటె సుహాసిని, నలగట్ల పార్వతి, ఈటె మయూరి, సోంపల్లి సావిత్రి, కొప్పుల లావణ్య, ఈసంపల్లి నర్సమ్మ, జుట్టు రమణ, కొప్పుల నారాయణ, చుక్క సాయి, కొప్పుల సాంబశివక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న నాటుసారా పట్టివేత

**-70లీటర్‌ల నాటుసారా, మోటార్ సైకిళ్ళను స్వాధీన పరుచుకున్న పోలీసులు**



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం ఎస్సై గణేష్ తన సిబ్బందితో కలిసి దుమ్ముగూడెం మండలం పెద్దనల్లబెల్లి గ్రామశివారులో శుక్రవారం వాహన తనిఖీలు చేస్తుండగా పోలీసులను చూసి మోటార్ సైకిల్‌పై వస్తున్న ఒక వ్యక్తి కంగారు పడుతూ కనిపించగా పోలీసులు అతనిని ఆపి తనిఖీ చేయగా అతని వద్ద రెండు బస్తాల్లో 70 లీటర్‌ల నాటుసారాను స్వాధీన పరుచుకున్నారు. అతనిని అదుపులోకి తీసుకుని విచారించగా దుమ్ముగూడెం మండలం సుజ్ఞానపురం గ్రామానికి చెందిన భూక్యా భిక్షంగా గుర్తించారు. సమీప ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని తక్కువధరకు నాటుసారాను కొనుగోలు చేసి తెలంగాణలో అమ్ముతున్నాడని అతని వద్ద రెండు బస్తాల్లో ఏడు కవర్‌లలో ఉన్న 70 లీటర్‌ల నాటుసారాతో పాటు డిస్కవరీ మోటార్‌సైకిల్‌ను స్వాధీనపరుచుకుని దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌కు తరలించారు. దుమ్ముగూడెం ఎస్సై కేశవరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బతుకమ్మ చీరల పంపిణీ



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా అర్హులైన మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం శుక్రవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగింది. భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య సూచనల మేరకు స్థానిక జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్‌రావులు బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న బతుకమ్మ చీరలను సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ తెల్లం సీతమ్మ మహిళలకు తెలిపారు. దుమ్ముగూడెం మండలానికి ప్రస్తుతం రూ.13,521 బతుకమ్మ చీరలు వచ్చాయని, సుమారు 4వేల చీరలను శుక్రవారం వివిధ పంచాయతీ కార్యాలయాల వద్ద లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు తహసిల్దార్ తెలిపారు. రెండు, మూడు రోజుల్లో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం పూర్తి చేయనున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక లక్ష్మీనగరం గ్రామపంచాయతీ సర్పంచ్ సరియం రాజమ్మ, పలువురు ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

## అవగాహన సదస్సు జరుగు గిరిజన భవనాన్ని పరిశీలించిన ఐటిడిఏ పీవో



భద్రాచలం, ప్రభాతవార్త :

గిరిజన ప్రాంతాలలో ఉన్నటువంటి పీసా చట్టం, అటవీ హక్కుల చట్టంపై అవగాహన సదస్సు మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తునట్లు



ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ తెలిపారు. శుక్రవారం పిసా చట్టం అటవీ హక్కుల చట్టంపై అవగాహన సదస్సు జరుగు గిరిజన భవనం ఆయన పరిశీలించి ఈ సదస్సుకు వచ్చే అధికారులకు గిరిజన సంఘాల నాయకులకు ఎటువంటి లోటు పాట్లు రాకుండా చూసుకోవాలని ఆయన అధికారులకు ఆదేశించారు. ఈ అవగాహన కార్యక్రమానికి సీనియర్ అడ్వకేట్ మరియు గిరిజన చట్టాలపై పూర్తి అవగాహన కలిగిన త్రినాథరావు విచ్చేయుచున్నందున, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఎంపీడీవోలు, ఎంపీఓలు, సర్పంచులు, పంచాయితీ సెక్రటరీలు, పిసా వైస్ ప్రెసిడెంట్లు మరియు సక్రటరీ, మొబిలైజర్లు అడ్వకేట్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్ సంబంధించిన విద్యార్థులకు ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన భవన్‌కు శనివారం ఉదయం 10గంటల వరకు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఎస్ఓ సురేష్ బాబు, బిటిఆర్‌వైఎఫ్ఆర్ శ్రీనివాస్, ఏపీవో పవర్ మునీర్ పాషా, హెచ్ ఎన్ టిసి అశోక్ కుమార్ డిఎస్ఓ ప్రభాకర్ రావు, డిఈహరీష్, ఏటీడీవో నరసింహారావు, టీఏ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


ESTD:2007 EAMCE,ICET,ECET&POLYCET:AKIT

**ABDUL KALAM INST OF TECH SCIENCES**

( Approved by AICTE, New Delhi & Affiliated to JNTUH,Hyderabad)

VEPALAGADDA – V , SUJATHANAGAR-M, BHADRADRI KOTHAGUDEM – DIST

E-mail id: akits.org@gmail.com, www.akits.ac.in

cell No:8639164084

**ADMISSION NOTIFICATION FOR CATEGORY –'B' SEATS**

Applications are invited for admission into M.Tech & MBA in Management Quota (B-Category seats-30%) for the academic year 2023-24. Application forms are available in the college office free of cost of 200 Rs and can be downloaded from the college website. Eligibility as per the Telangana State Government norms. Applications can be submitted in person in the college for CAT-B seats on or 9.10.2023

| Course | MBA |
|---|---|
| Total Intake | 60 |
| B-Category (30%) | 18 |

| Course | M.Tech (EPS) | M.Tech (TE) |
|---|---|---|
| Total Intake | 18 | 18 |
| B-Category (30%) | 6 | 6 |

Principal




# భద్రాద్రి అభివృద్ధిలో కమ్యూనిస్టు పార్టీల చెరగని ముద్ర ఉంది

-అధికార ప్రతిపక్ష పార్టీల రాజకీయ క్రీడను గమనించాలి

-ఎన్నికలప్పుడే ప్రజా సమస్యలు గుర్తుకొస్తాయి

-నిరంతరం కమ్యూనిస్టులు ప్రజల పక్షానే

-సీపీఐ పట్టణ విస్తృతస్థాయి సమావేశంలో రాష్ట్ర నేత రావులపల్లి

భద్రాచలం, ప్రభాతవార్త :

రాష్ట్రంలో రాజకీయ క్రీడ మొదలైందని అధికార, ప్రతిపక్ష పార్టీల రాజకీయ క్రీడలను ప్రజలు గమనించి భవిష్యత్తులో తగిన బుద్ధి చెప్పాలని, ఎన్నికల యుద్ధంలో ఎన్నికల ఎప్పుడు వచ్చినా కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు సమర్థవంతంగా పనిచేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రావులపల్లి రాంప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం సీపీఐ కార్యాలయంలో రాయల రాములు అధ్యక్షతన పట్టణ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాంప్రసాద్ మాట్లాడుతూ .. భద్రాద్రి నియోజకవర్గ అభివృద్ధిలో కమ్యూనిస్టుల పాత్ర మరువలేనిదని, అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత అధికార, ప్రతిపక్షాలకు లేదని, చిమ్మ చీకట్లు కమ్ముకున్న నియోజకవర్గంలో వెలుగు దారి చూపించింది కమ్యూనిస్టులని చరిత్ర కనుమరుగు చేయడం ఎవరి వల్ల కాదని అన్నారు. ఎన్నికలప్పుడే అధికార ప్రతిపక్ష పార్టీలకు ప్రజా సమస్యలు గుర్తుకు వస్తాయని,



కానీ ఎన్నికలు ఉన్నా లేకపోయినా ఓట్లు ఉన్నా సీట్లు ఉన్నా లేకపోయినా కమ్యూనిస్టు పార్టీ నిరంతరం ప్రజల పక్షాన కొట్లాడుతుందని అన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాలని, ప్రభుత్వ పథకాలు ఏమి అధికార, ప్రతిపక్ష పార్టీల సొంత పథకాలు కావని ఎద్దేవా చేశారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా రాజకీయ క్రీడలను గమనించి, కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు సమర్థవంతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి సునీల్‌కుమార్, పట్టణ నాయకులు మారెడ్డి శివాజీ, బత్తుల నర్సింహులు, మీసాల భాస్కరరావు, లంకపల్లి విశ్వనాథ్, శివప్రసాద్, హిమాంఖాసీం, జక్కం గోపి, సింగు కోటి, రాజుదేవ నాగరాజు, ఏడుకొండలు, బాబు, మారెడ్డి గణేష్, దానియేలు ప్రదీప్, కొలుపాక శివ, రాయల సాయి, కిరణ్, వరరరాజు, చెన్నకేశవ, రామలక్ష్మి, వరలక్ష్మి, సుశీల తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ భద్రాచలం పట్టణ కన్వీనర్‌గా రాయల రాములు

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :



ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) భద్రాచలం పట్టణ కన్వీనర్‌గా శుక్రవారం జరిగిన ఏఐటీయూసీ పట్టణ సమావేశంలో రాయల రాములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా కో.కన్వీనర్‌గా లంకపల్లి విశ్వనాథ్, కన్వినింగ్ కమిటీ సభ్యులుగా గుంజ చెన్నకేశవ, బైరు వరలక్ష్మి, జక్కం గోపి, రమేష్, పూలమ్మ, బత్తుల నర్సింహులు, చిట్టమల్ల అనిల్‌లను ఎన్నుకున్నట్లు ఏఐటీయూసీ సీనియర్ నాయకులు మారెడ్డి శివాజీ ప్రకటించారు.

## బ్రేక్ ఫాస్ట్ స్కీంను ప్రారంభించిన ఎమ్మెల్యే పొదెం వీరయ్య

భద్రాచలం, ప్రభాతవార్త :



భద్రాచలం శాసన సభ్యులు పొదెం వీరయ్య పట్టణంలోని తాతగుడి సెంటర్ నందు గల ప్రభుత్వ ప్రైమరీ స్కూల్‌లో బ్రేక్ ఫాస్ట్ స్కీను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. చదువు మీద శ్రద్ధతో ఇంటి వద్ద నుండి హడావుడిగా బడికి వచ్చే చిన్నపిల్లలకు ఉదయాన్నే బ్రేక్ ఫాస్ట్ అందించడం అనే పథకం మంచిదేనని, కాకపోతే ఎన్నికలకు రెండు నెలల ముందు కాకుండా రెండు, మూడు సంవత్సరాల ముందు ప్రారంభించి ఉంటే బాగుండేదని, అందరూ కడుపు నింపాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాలను తీసుకువచ్చిందని, మధ్యాహ్న భోజన పథకం యొక్క బిల్లులను చెల్లించి మధ్యాహ్న భోజన పథకా కార్మికుల సమస్యలను కూడా పరిష్కరిస్తే బాగుంటుందని ఆయన అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సరెళ్ళ నరేష్, టీపీసీసీ సభ్యుడు బుడగం శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతిరేల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బోగాల శ్రీనివాసరెడ్డి, అడబాల వెంకటేశ్వరరావు, బలుసు నాగ సతీష్, గర్నేపల్లె అశోక్, యూత్ కాంగ్రెస్ జై జన అధ్యక్షుడు చింతిరేల సుధీర్, ఎస్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షుడు సరెళ్ళ వెంకటేష్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు రాసమళ్ళ రాము, విద్యార్థి శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు తప్పవు

-ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తూ వాహనాలు పార్కింగ్ చేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్ హెచ్చరించారు. పట్టణంలోని పాతమార్కెట్, ఐటడిఏ రోడ్డుతో పాటు ఇతర ప్రాంతాల్లో రోడ్లపై పార్క్ చేసిన లారీలను, ఆటోలను శుక్రవారం గుర్తించారు. వాటి నెంబర్ ఆధారంగా యజమానులకు ఈ –చలానా విధించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్ షాపుల నిర్వాహకులకు కూడా కౌన్సిలింగ్ నిర్వహించారు. రోడ్లపైకి షాపుల సరుకులను పెట్టవద్దని, నిర్దేశించిన పార్కింగ్ ప్రదేశంలోనే వాహనాలు పెట్టే విధగా షాపులకు వచ్చే ఖాతాదారులకు సూచించాలన్నారు. తోపుడు బండ్ల వ్యాపారులు కూడా ట్రాఫిక్‌కు ఎవరైనా అంతరాయం కలిగిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణంలో ప్రతి ఒక్కరూ విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలకు దూరంగా ఉండాలని ప్రజలకు, వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్సైలు, కానిస్టేబుల్, సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు పిల్లల నడవడిక పట్ల శ్రద్ధ వహించాలి

-ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రుల సమావేశం

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :



తల్లిదండ్రులు తమ పిల్లల నడవడిక పట్ల శ్రద్ధ వహించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల భద్రాచలం ప్రిన్సిపల్ అన్నారు. శుక్రవారం కళాశాలలో ఒకేషనల్ ఆర్ట్స్ అండ్ సైన్స్ విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ సీ.హెచ్.కృష్ణవేణి మాట్లాడుతూ .. విద్యార్థులు కళాశాల నుండి ఇంటికి వచ్చిన తరువాత వారి ప్రవర్తన, నడవడిక పరిశీలించాలని, అంతేకాకుండా ఆ రోజు కళాశాలలో జరిగిన పాఠ్యాంశాలను చదువేటట్లు చూడాలని, సెల్‌ఫోన్‌కు దూరంగా ఉంచాలని, విద్యార్థుల కీలక దశ ఈ ఇంటర్మీడియట్ కాబట్టి ఈ దశలో వారిని ఉన్నతంగా తీర్చిదిద్దాలని అన్నారు. అంతేకాకుండా కళాశాలలో అధునాతన లైబ్రరీ, డ్రింకింగ్ వాటర్ సైన్స్ ల్యాబ్‌లు కలవని, త్రిప రోజు విద్యార్థులతో డ్రిల్ పీరియడ్ నిర్వహించబడుతుందని తెలియజేశారు. కాబట్టి తల్లిదండ్రులు ప్రభుత్వ కళాశాలలో తమ పిల్లలను చేర్పించినందుకు అభినందించారు. కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## యువకులకు క్రీడాసామాగ్రి పంపిణీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ము గూడెం మండలంలోని పలు గ్రామ పంచాయతీ కార్యాల యాల వద్ద రాష్ట్ర ప్రభుత్వం యువత కోసం అందిస్తున్న క్రీడా సామాగ్రిని పలువురు ప్రజా ప్రతినిధులను యువకులకు పంపిణీ చేశారు. దుమ్ముగూడెం మండలంలోని చిన్నబండిరేవు పర్ణశాల, పెద్దనల్లబెల్లి గ్రామంలో ఉన్న పంచాయతీ కార్యాలయాల వద్ద దుమ్ముగూడెం జడ్పీటీసీ తెల్లం సీతమ్మ చేతులమీదుగా క్రీడాసామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావు పాల్గొని మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీట వేస్తుందని, యువత క్రీడల్లో రాణించాలని ఆయన అన్నారు. అనంతరం పర్ణశాలలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పోలింగ్ ఏజెంట్లకు శిక్షణ

-ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్టేట్ ఎల్‌డీఎం కో.ఆర్డినేటర్ అనిల్

భద్రాచలం, ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ పోలింగ్ ఏజెంట్లయిన 176 మందికు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం శిక్షణ సదస్సును నిర్వహించారు. ఈ శిక్షణ సదస్సుకు ముఖ్య అతిథులుగా భద్రాచలం శాసనసభ్యుడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొదెం వీరయ్య, ఎల్‌డీఎం స్టేట్ కో.ఆర్డినేటర్ డా.అనిల్ హాజరై నియోజకవర్గంలోని 176మంది కాంగ్రెస్ పార్టీ బూత్ ఏజెంట్‌లుగా ఉన్న వారికి శిక్షణ సదస్సు ద్వారా పోలింగ్ విధానంపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణ సదస్సుల్లో భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సరెళ్ళ నరేష్, టీపీసీసీ సభ్యుడు బుడగం శ్రీనివాస్, ఎల్‌డీఎం కో.ఆర్డినేటర్, టీపీసీసీ సభ్యుడు నల్లపు దుర్గాప్రసాద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ డిపార్టుమెంట్ చైర్మన్ చింతిరేల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోగాల శ్రీనివాసరెడ్డి, బలుసు నాగ సతీష్, బంధం శ్రీనివాస్‌గౌడ్, బత్తుల తిరుపతయ్య, దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లంక శ్రీనివాసరావు, చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆవుల విజయ్‌భాస్కర్‌రెడ్డి, వెంకటాపురం మండల అధ్యక్షుడు హుస్సేన్, జిల్లా ఎస్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్, పులిగుండాల సర్పంచ్ సోడి చలపతి, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్‌ఖాన్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు చింతిరేల సుధీర్, కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, ఎస్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షుడు సరెళ్ల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పథకాలపై ప్రచారం నిర్వహించిన బట్టా విజయ్‌గాంధీ

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు పినపాక నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా రాబోయే రోజుల్లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెనువెంటనే తెలంగాణ ప్రజానీకానికి అమలు చేయబోయే పలు అభివృద్ధి సంక్షేమ పథకాలపై కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యువనేత బట్టా విజయ్‌గాంధీ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు పూలపెల్లి సుధాకర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు హరీష్‌యాదవ్, చర్పా తిరుపతి, భూక్యా ప్రవీణ్‌కుమార్, గుగులోత్ సాయి, వంశీ, సుమన్, చల్లా అజయ్‌కుమార్, నాగరాజు, బొర్రా సత్తి, మడకం మహేష్, పార్టీ సోషల్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం శ్రమించే నేతకు జనం గుండెల్లో స్థానం

## -రాష్ట్రంలో కాంగ్రెస్‌దే అధికారం-'పాముల సంగయ్య' విగ్రహావిష్కరణలో 'భట్టివిక్రమార్క'



**మధిర,అక్టోబర్06ప్రభాతవార్త**

ప్రజల కోసం శ్రమించే నాయకునికి ప్రజలు తమ గుండెల్లో స్థానం కల్పిస్తారని ఇది మాజీ ఎంపిపి పాముల సంగయ్య విషయంలో మరోమారు రుజువైందని మధిర శాసనసభ్యుడు సిఎల్‌పినేత మల్లుభట్టివిక్రమార్క అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చిలుకూరు గ్రామంలో గ్రామసర్పంచ్ నిడమానూరి సంధ్యావంశీల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వర్గీయ పాములసంగయ్య, మాజీ ప్రధానులు ఇందిరా,రాహూల్‌గాంధీల విగ్రహాల ఆవిష్కరణను భట్టివిక్రమార్క నిర్వహించారు. ఈకార్యక్రమానికి హాజరయ్యేందుకు గ్రామానికి చేరుకున్న ఆయనకు మండలపార్టీ నాయకులు నిడమానూరువంశీ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు,ప్రజలు పెద్దఎత్తున స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సభలో భట్టివిక్రమార్క మాట్లాడుతూ, మారుమూల గ్రామంగా ఉన్న చిలుకూరులో పుట్టిన సంగయ్య కాంగ్రెస్‌పార్టీ నాయకునిగా వార్డుసభ్యునిగా,ఎంపిపిగా పనిచేసి ఈప్రాంత ప్రజల సమస్యలపై శాసనసభలో చర్చించి పరిష్కరించేలా పనిచేసారన్నారు. ఆయన లాంటి ప్రజానాయకుని విగ్రహాన్ని ఆవిష్కరించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. గ్రామస్థాయి నాయకుడైనా ప్రజలకోసం పనిచేసే వారికి గుర్తింపు ఉంటుందని, కొంతమంది నాయకులు చనిపోతే గుర్తొచ్చినప్పుడు స్మరించుకుంటామని, కాని ప్రజల మదిలో ముద్రవేసుకున్న నాయకుడిని నిత్యం చూసుకునేలా,భవిష్యత్ తరాలు స్మరించుకునేలా విగ్రహాలను ఏర్పాటుచేయడం జరుగుతుందని, ఆకోవలో సంగయ్య ఈగ్రామమే కాక మధిర ప్రాంతంలో గుర్తింపు ఉన్న నాయకుడని అన్నారు. ప్రజలకు సంక్షేమ అభివృద్ధి ఫలాలను అందించిన కాంగ్రెస్‌పార్టీ రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి రానున్నదన్నారు. అన్నివర్గాలకు ప్రయోజనం సమకూర్చే మహాలక్ష్మి, రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మఇండ్లు,యువవికాసం, చేయూత వంటి ఆరు హామీలతో ప్రజలకు కాంగ్రెస్‌పార్టీ గ్యారంటీ హామీని ఇచ్చిందని, వీటిని అధికారంలోకి రాగానే అమలుచేస్తామని భట్టివిక్రమార్క అన్నారు. ఈకార్యక్రమాల్లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ళదుర్గాప్రసాద్,వేమిరెడ్డిశ్రీనివాసరెడ్డి,మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిశోర్, మిర్యాలరమణ,తూమాటినవీన్‌రెడ్డి,అద్దంకిరవి,వఋవ్వావెంకయ్యబాబులతో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

# మధిరకు సబ్‌కోర్టు మంజూరు

## -భవననిర్మాణ నిధుల మంజూరుకై భట్టికి వినతి



**మధిర,అక్టోబర్6ప్రభాతవార్త**

మధిర ప్రాంతంలో చిరకాలంగా న్యాయవాదులు,ప్రజలు కోరుతున్న సబ్‌కోర్టును ఎట్టకేలకు మంజూరుచేస్తూ రాష్ట్రప్రభుత్వం న్యాయవిబాగం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 57వివిధ కోర్టుల ఏర్పాటుకు సంబందించి పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలకు ఆర్ధికపరమైన అంశాలను పరిష్కరిస్తూ జివోను విడుదల చేసారు. ఖమ్మంజిల్లాలో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మధిరలో సబ్‌కోర్టు అంశంకూడా ఈచోటుపొందడంతో న్యాయవాదులు హర్షాతిరేకాలు వ్యక్తంచేసారు. ఈమేరకు మధిరలో శుక్రవారం మధిరలో భట్టివిక్రమార్కను కలిసి శిధిలావస్థకు చేరుకున్న కోర్టుభవనం స్థానంలో కొత్తభవననిర్మాణానికి గాను రూ.24 కోట్లు మంజూరు చేయించడంలో, సబ్‌కోర్టు ఏర్పాటుపై కీలకభూమికపోషించినందుకు ధన్యవాదాలు తెలిపారు. నిధుల మంజూరు చేస్తున్నట్లు ప్రకటించి ఏడాదికావస్తున్నా ఇప్పటివరకు నిధుల మంజూరులో జరుగుతున్న జాప్యంను వివరిస్తూ న్యాయవాదులు వినతిపత్రాన్ని అందచేసారు. దీంతో తక్షణమే స్పందించిన ఆయన ఆర్ధికశాఖ ప్రత్యేక కార్యదర్శికి మధిరకోర్టు భవన నిధులను తక్షణమే విడుదల చేయాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవననిర్మాణానికి సంబందించిన నిధులను విడుదల చేయించి నూతన భవననిర్మాణాన్ని త్వరితగతిన చేపట్టేలా కృషిచేస్తానని న్యాయవాదులు వాసంశెట్టి కోటేశ్వరరావు,కట్టాపూర్ణచందర్‌రావు,నంబూరిజనార్ధన్‌రావు,కావూరిరమేష్,తెలబ్రోలువెంకటరావు,ఎస్.సతీష్,సుంకుమోహన్‌దాస్,దిరిశాలజగన్మోహన్‌రావు,చావలిరామరాజులకు హామీ ఇచ్చారు.

# అల్పాహార పథకాన్ని ప్రారంభించిన 'లింగాల'

## -బతుకమ్మచీరలు, క్రీడాకిట్‌ల పంపిణీ





**మధిర,అక్టోబర్6ప్రభాతవార్త**

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన బడిపిల్లలకు అల్పాహారం పథకాన్ని శుక్రవారం మధిర మండల పరిధిలోని ఖమ్మంపాడు యుపిఎస్ పాఠశాలలో జిల్లా పరిషత్‌చైర్మన్ లింగాలకమల్‌రాజ్ ప్రారంభించారు. విద్యార్థులకు స్వయంగా అల్పాహారాన్ని వడ్డించి వారితో కలిసి టిఫిన్‌చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణప్రాంతాలలో పట్టణాల్లో ప్రభుత్వ విద్యను బలోపేతం చేసే దిశగా విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించడం కోసం సిఎం కెసిఆర్ ఈపథకానికి రూపకల్పనచేసారన్నారు. ఇప్పటికే ఉచితంగా పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాం, మధ్యాహ్నభోజనం అందించడం జరుగుతుందని, విద్యార్థులు ప్రభుత్వం అందించే తోడ్పాటును సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యనభ్యసించాలన్నారు. ఈకార్యక్రమానికి అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్,గ్రామ సర్పంచ్ దొండపాటిరుక్మిణమ్మ, డిసిసిబి వైస్‌చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, ఎంపిపి లలిత,తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపిడివో సిలార్‌సాహెబ్,ఎంఇవో వై.ప్రభాకర్‌తదితరులు పాల్గొన్నారు.

### బతుకమ్మచీరల పంపిణీ :

మధిర పట్టణంలోని మార్కెట్‌యార్డ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో బతుకమ్మచీరలు, యువతకు క్రీడాకిట్‌లను జిల్లాపరిషత్‌చైర్మన్ లింగాల కమల్‌రాజ్ పంపిణీచేసారు. 22వవార్డులో కొత్తగా చేపడుతున్న సిసిరోడ్ల నిర్మాణపనులకు మున్సిపల్‌చైర్‌పర్సన్ మొండితోకలత తో కలిసి భూమిపూజలో పాల్గొన్నారు. ఈకార్యక్రమాల్లో అధికారులు, కౌన్సిలర్‌లు,నాయకులు పాల్గొన్నారు.

## జేవీఆర్ ప్రిన్సిపల్‌గా విజయ్ కుమార్



**సత్తుపల్లి, అక్టోబర్ 06, ప్రభాతవార్త:**

సత్తుపల్లి జలగం వెంగళరావు ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్‌గా డాక్టర్ కొవ్వాడ విజయ్ కుమార్‌ను నూతన ప్రిన్సిపల్‌గా ప్రభుత్వం నియమించింది. ఇప్పటి వరకు ఈ కళాశాలలో ఎఫ్‌ఏసి ప్రిన్సిపల్‌గా ఐదేళ్లపాడు పానెం రామ చంద్రరావును పని చేశారు. ఇదే కళాశాలలో బోటనీ లెక్చరర్‌గా పనిచేస్తున్న విజయ్ కుమార్‌ను సీనియార్టీ ఆధారంగా ఉన్నత విద్యా, తెలంగాణ ప్రభుత్వం డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్ నియామకంలో సీనియార్టీ ప్రాతిపదికన ఈయనకు పదోన్నతి కల్పించి శుక్రవారం నూతన ప్రిన్సిపల్‌గా కె.విజయ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల అభ్యున్నతి కోసం, అన్ని అంశాలలో కళాశాలను బలోపేతం చేయడం కోసం కృషి చేస్తానని ఆయన అన్నారు. నూనత ప్రిన్సిపల్ విజయ్ కుమార్‌కు తాజా, మాజీ ప్రిన్సిపల్ పానెం రామచంద్రరావు, వైస్ ప్రిన్సిపల్ జి. వీరన్న, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.




## బతుకమ్మ చీరలు, స్పోర్ట్స్ కిట్లు, కళ్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ





**ఎర్రుపాలెం,అక్టోబర్ 6, ప్రభాతవార్త :**

తెలంగాణ ప్రభుత్వం ఆడపడుచులకు ఇచ్చే బతుకమ్మ చీరలు, కళ్యాణ లక్ష్మి, స్పోర్ట్స్ కిట్లు శుక్రవారం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... చెల్లెలకి కేసీఆర్ పసుపు, కుంకుమ కింద బతుకమ్మ చీరలను, దసరా రోజున అనవాయితీగా ఇస్తున్నారు. అనంతరం కళ్యాణలక్ష్మీ చెక్కును 46మందికి అందజేస్తూ ప్రతి ఇంటికి మేనమామవై రూ. 1లక్ష 116లు ఇచ్చే ముఖ్యమంత్రి దేవంలో ఒక్క కేసీఆర్ మాత్రమేనని అన్నారు. ఈ కార్యక్రమానికి తహశీల్దార్ ఉషా శారద, జడ్పీటీసీ శీలం కవిత, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పంపి సాంబశివరావు, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు మొగిలి అప్పారావు, వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, పురుషోత్తం రాజు, వైస్ ఎంపీఈప రామకోటయ్య, మూల్పురి శ్రీనివాసరావు, పరిగి రామకృష్ణ, బీఆర్ఎస్ పార్టీ వివిధ హోదాలో ఉన్న నాయకులు, అధికారులు, లబ్దిదారులు తదితరులు హాజరైనారు.

## రాష్ట్రపతి మెడల్‌ను అందుకున్న ఫైర్‌ఆఫీసర్ 'యర్రగుంట'



**మధిర,అక్టోబర్6ప్రభాతవార్త**

మధిర అగ్నిమాపకశాఖ అధికారిగా ఉన్న యర్రగుంట వెంకటేశ్వరరావుకు ప్రకటించిన రాష్ట్రపతిమెడల్‌ను శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర హోంశాఖమంత్రి మహమూద్‌అలీ అందచేసారు. అగ్నిమాపకశాఖ డిజి యర్రానాగిరెడ్డితో పాటు పలువురు అధికారులు ఈకార్యక్రమంలో ఉన్నారు. యర్రగుంట తన విధినిర్వహణలో బాద్యతాయుతమైన పాత్రను నిర్వహిస్తూ అగ్నిమాపక శాఖలో ఒప్రత్యేకమైన గుర్తింపును పొందారు. మధిర నియోజకవర్గ కేంద్రంలో ఉన్న ఫైర్‌స్టేషన్‌లో అధికారిగా పరిధిలోని 100గ్రామాలలో అగ్నిప్రమాదాలు,ప్రకృతివైపరీత్యాలు, ఇతర ప్రమాదాల సందర్భంగా ఆస్తులతో పాటు ప్రాణాలను కాపాడడంలో సిబ్బందితో కలిసి ఈయన సేవలకు గుర్తింపుగా ఈమెడల్ లభించింది. ఈయనను వివిధ శాఖల అధికారులు, తోటిసిబ్బంది,ప్రముఖులు అభినందించారు.

## ఫీజు రియంబర్స్‌మెంట్ ఇవ్వడానికి ఉత్తర్వులపట్ల హర్షం

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 6 ప్రభాతవార్త :**

ఇతర రాష్ట్రాలలో జాతీయ విద్యాసంస్థలలో చదువుకునే బీసీ విద్యార్థులకు ప్రతి సంవత్సరం రెండులక్షల రూపాయల ఫీజు రియంబర్స్‌మెంట్ ఇవ్వడానికి ఉత్తర్వులుజారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం కేసీఆర్‌కు బీసీ జాక్‌రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునారి శేషు కృతజ్ఞతలు తెలియచేస్తూ హర్షం వ్యక్తంచేశారు. యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో డా.శేషు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాలలో జాతీయ విద్యాసంస్థలైన ఐఐటీ,ఎన్ఐటీ ఐఐఎం ట్రిబుల్ ఐటీ బిట్స్ లాంటి 200ఎంపిక చేసిన విద్యాసంస్థలలో చదువుకునే బీసీ విద్యార్థులకు సంవత్సరానికి రెండులక్షల రూపాయల ఫీజు చెల్లించడానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. రాష్ట్రంలో కూడా ఇంజనీరింగ్ ఇతర ప్రొఫెషనల్ కోర్సులు చదువుతున్న బీసీ విద్యార్థులకు ర్యాంకుతో సంబందం లేకుండా పూర్తి ఫీజులు చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు.




# రుణం పేరుతో గిరిజన మహిళలకు కుచ్చుటోపీ

**-23 మంది వద్ద రూ.57వేలు వసూలు చేసి ముఖం చాటింపు**

**-స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బాధిత మహిళలు**

*ములకలపల్లి, అక్టోబర్ 6 (ప్రభాతవార్త) :*

జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో కొత్తగా బ్యాంకు ఏర్పాటు చేసి వ్యక్తిగత రుణాలు ఇస్తున్నారని చెప్పి ఓ వ్యక్తి కొందరితో కలిసి అమాయక గిరిజన మహిళల వద్ద రూ.57వేలు వసూలు చేసి మోసం చేసిన ఘటన మండల పరిధిలోని గడ్డంవారిగుంపులో ఆలస్యంగా వెలుగుచూసింది. దీనికి సంబంధించి బాధిత గిరిజన మహిళలు స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన వివరాల ప్రకారం...గడ్డం వారిగుంపు గ్రామానికి



చెందిన 23 మంది గిరిజన మహిళలను మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన కొదుమూరి జగదీష్ అనే వ్యక్తి మరికొందరితో కలిసి మహిళలకు రుణం ఇప్పిస్తామని నమ్మబలికి ఒక్కో మహిళ నుంచి అడ్వాన్స్‌గా రూ.2500ల చొప్పున రూ.57వేలు వసూలు చేశాడు. నెలలు గడుస్తున్నా రుణం మంజూరు కాకపోవడంతో బాధిత గిరిజన మహిళలు జగదీష్‌ను కలిసి నిలదీశారు. మీ అందరికీ రుణం మంజూరయ్యేందుకు అవసరమైన సిబిల్ స్కోర్ లేదని, అందుకే రుణం రావడానికి ఆలస్యమవుతుందని చెబుతూ వస్తుండటంతో బాధిత మహిళలు వాపోయారు. రుణం రాకపోయినా పర్వాలేదు మా డబ్బులు తిరిగి ఇవ్వాలని అడగ్గా డబ్బులు ఇవ్వకపోగా కులంపేరుతో దూషణలు చేస్తూ ఏంచేసుకుంటారో చేసుకోండని బెదిరింపులకు దిగడంతో మోసంచేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని, తాము కట్టిన డబ్బులు తిరిగి ఇప్పించి న్యాయం చేయాలని ములకలపల్లి పోలీసుస్టేషన్‌లో శుక్రవారం బాధిత మహిళలు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదు చేసిన వారిలో వెల్కం సుభద్ర, కుంజా నాగమణి, సున్నం లక్ష్మి, గడ్డం చిట్టెమ్మ, కుర్సం సీతమ్మ, గడ్డం రమణ, కల్కి తిరుపతమ్మ, కొమరం పద్మ, జ్యోతి, సరస్వతి, సూరమ్మ, విమల, పద్మలు ఉన్నారు.

## పదోన్నతులతో కూడిన బదిలీలు చేపట్టాలి

*పాల్వంచ, అక్టోబర్ 6 - (ప్రభాతవార్త):*



రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియలో భాగంగా ఎస్‌జీటీ ఉపాధ్యాయులకు పదోన్నతులతో కూడిన బదిలీలు చేపట్టాలని, గిరిజన సంక్షేమశాఖ ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతుల షెడ్యూల్‌ను వెంటనే విడుదల చేయాలని,కనీసం 15 శాతం ఐఆర్ ప్రకటించాలని టీపీటీఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వదనద నిరసన ప్రదర్శన చేశారు. ఈ నిరసన ప్రదర్శనలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుమ్మడి సమ్మయ్య, జిల్లా అధ్యక్షుడు బుటారి రాజు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం సరైన సమయంలో పదోన్నతులు, బదిలీలు చేపట్టక కోర్టు కేసుల పేరుతో సమస్యను జటిలం చేయాలని చూస్తుందని విమర్శించారు. పై స్థాయిలో ఉన్న హెచ్‌ఎంలు, స్కూల్ అసిస్టెంట్ల పదోన్నతులు, బదిలీలు సజావుగా చేపట్టి ఎస్‌జీటీల విషయంలో పదోన్నతులు ఇవ్వకుండా కేవలం బదిలీలు మాత్రమే చేపట్టడాన్ని టీపీటీఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. ఈ ప్రక్రియ వల్ల దాదాపుగా 30 ఏండ్లుగా సర్వీసులో ఉండి ఒక్క ప్రమోషన్ తీసుకోకుండా రిటైర్మెంట్ అయ్యే పరిస్థితులు తెలంగాణలో దాపురించడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో రామాచారి, జోగా రాంబాబు, సత్తిబాబు, సరియా, రమేష్, భాగ్యారావు, బాలు, కుర్సం వెంకటేశ్వర్లు, బుచ్చి రాములు, వెంకటేశ్వర్లు, సుధాకర్, ఈశ్వర్, ఇమ్మానుయేల్, సమ్మయ్య, వెంకటేశ్వర్లు, కాంతారావు, కమల పాల్గొన్నారు.

## లక్ష్మయ్య కుటుంబానికి పూర్వ విద్యార్థుల కమిటీ ఆర్థికసాయం

*ములకలపల్లి, అక్టోబర్ 6 (ప్రభాతవార్త) :*

మండల పరిధిలోని చౌటిగూడెం గ్రామంలో నివసిస్తున్న పూర్వ విద్యార్థి వర్సా లక్ష్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న పాల్వంచ ఆశ్రమ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల కమిటీ అధ్యక్షులు కటుకూరి శేఖర్‌బాబు ఆధ్వర్యంలో చౌటిగూడెం గ్రామానికి వెళ్లి రూ.10వేలు ఆర్థికసాయం బాధితుని కుటుంబసభ్యులకు అందజేశారు. దీంతో కుటుంబసభ్యులు పూర్వ విద్యార్థులకు, కమిటీ బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థుల కమిటీ బాధ్యులు గొగ్గల వెంకటేశ్వర్లు, దేవబత్తిని మోహన్, వలదాసు ప్రవీణ్, నాగేశ్వరరావు, సున్నం నర్సింహారావు, రమేష్, ఖాదీర్, వీరబాబు, రవీందర్, కిన్నెర శ్రీను,రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## నిధులు కాజేసిన వెలుగు సిబ్బందిపై డ్వాక్రా మహిళల ఆగ్రహం

**- పోకలగూడెం గ్రామ దీపికపై చేయిచేసుకున్న మహిళలు**

*చండ్రుగొండ, అక్టోబర్ 6 - (ప్రభాతవార్త):*

డ్వాక్రా సంఘాల నుంచి వసూళ్లు చేసిన శ్రీనిధి రుణాల నిధులు కాజేసిన వెలుగు సిబ్బందిపై పోకలగూడెం గ్రామానికి చెందిన మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం విచారణ కోసం గ్రామానికి వెళ్లిన ఏపీఎం సంతోష్, సీసీ సాయమ్మతో పాటు గ్రామానికి చెందిన గ్రామ దీపికను చుట్టుముట్టి గ్రామ దీపికపై చేయి చేసుకున్నారు. నిధులు గోల్‌మాల్ వ్యవహారంపై గత జూన్‌లోనే శ్రీనిధి అధికారులు విచారణ జరిపి 23 సంఘాల నుంచి వసూళ్లు చేసిన రూ.7.83 లక్షలు దారిమళ్లాయని తేల్చారు. దీనికి సీసీ, గ్రామ దీపికను బాధ్యులు చేస్తూ ఈ నిధులను తిరిగి జమ చేయాలని ఇరువురు సిబ్బందిని శ్రీనిధి అధికారులు ఆదేశించారు. మూడు నెలల తర్వాత తమకు సంబంధం లేదని సిబ్బంది అడ్డం తిరిగారు. దీంతో సీసీ సాయమ్మను గత నెలలో ఉన్నతాధికారులు విధుల నుంచి తప్పించారు. మరోసారి డ్వాక్రా మహిళలతో చర్చించేందుకు గ్రామానికి వచ్చిన ఏపీఎం, సిబ్బందిపై మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో అక్కడి నుంచి ఏపీఎం, సీసీ జారుకున్నారు.

## ఖాళీ ప్లేట్లతో మధ్యాహ్న భోజన కార్మికుల వినూత్న నిరసన

*ములకలపల్లి, అక్టోబర్ 6 (ప్రభాతవార్త) :*



మధ్యాహ్న భోజన కార్మికులు నిరవధిక సమ్మెలో భాగంగా 9వ రోజు మండల కేంద్రంలోని ములకలపల్లిలో ఖాళీ ప్లేట్లు చూపుతూ వినూత్నరీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం మండల కార్యదర్శి బుగ్గ వెంకటనరసమ్మ మాట్లాడుతూ అప్పులు తెచ్చి పాఠశాలలో వంటలు వండి నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు పెండింగ్ బిల్లులు చెల్లించలేదని, పెంచిన రూ.2వేలు వెంటనే విడుదల చేయాలని, ఇతర డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పద్దం తిరుపతమ్మ, అంజమ్మ, అనసూర్య, సీత, కాంతి, పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మా నిర్ణయంలో మార్పు లేదు... సింగరేణి గుర్తింపు ఎన్నికలు ఇప్పుడు వద్దేవద్దు

**- 12 కార్మిక సంఘాల మూకుమ్మడి తీర్మానం**

*కొత్తగూడెం, అక్టోబర్ 6 - (ప్రభాతవార్త):*

సింగరేణిలో క్షేత్రస్థాయిలో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల తర్వాతే సింగరేణి గుర్తింపు ఎన్నికలను నిర్వహించాలని 12 కార్మిక సంఘాలు మూకుమ్మడిగా నిర్ణయించాయి. తమ అభిప్రాయం తెలుసుకోకుండానే తమ విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకోకుండానే ఏకపక్షంగా కేంద్ర కార్మికశాఖ అధికారి గత నెల 27న ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారని, దీన్ని అప్పుడే తీవ్రంగా ఖండించామని, వారు పేర్కొన్నారు. డీవైసీఎల్సీ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం సింగరేణి ఓటర్ల జాబితా మాకు అందిందా లేదా అన్నది తెలుసుకోకుండా మా అభిప్రాయాలకు గౌరవం ఇవ్వకుండా రాత్రికి రాత్రే ఈమెయిల్స్ ద్వారా నామినేషన్ల స్వీకరణ తేదీలను ప్రకటించడంలో పెద్దకుట్ర దాగి ఉందని అన్నారు. ఎన్నికల నామినేషన్ల ప్రకటన వచ్చినప్పటికీ ఎన్నికలు వాయిదా కోసం ఐక్యంగా పోరాటం చేస్తామని, విజయం సాధిస్తామని హైదరాబాద్‌లో 12 కార్మిక సంఘాలకు చెందిన నేతలు ప్రకటించారు.

## బతుకమ్మ చీరెలు తిరస్కరించిన ప్రజలు

*ఇల్లెందు రూరల్, అక్టోబర్ 6 - (ప్రభాతవార్త):*



మండలంలోని తిలక్‌నగర్ గ్రామ పంచాయతీలో గ్రామ ప్రజలు ప్రభుత్వం ఇస్తున్న బతుకమ్మ చీరెలను తిరస్కరించారు. చీరెల పంపిణీలో నాణ్యత లేని చీరెలు ప్రభుత్వం ఇవ్వడం బాగోలేదని, తమ మనోభావాలు దెబ్బతింటున్నాయని, ఇలాంటి చీరెలు ఇచ్చి తమను అగౌరవ పర్చడం సరికాదని వారు చెప్పారు. అదే విధంగా చీరెల పంపిణీ కార్యక్రమాన్ని అడ్డుకున్నారు.

## జూనియర్ అసిస్టెంట్ గ్రేడ్2 అభ్యర్థులకు ప్రొవిషనల్ నియామక ఉత్తర్వులు అందజేత

*కొత్తగూడెం, అక్టోబర్ 6 - (ప్రభాతవార్త):*



సింగరేణి సంస్థ నిర్వహించిన జూనియర్ అసిస్టెంట్ గ్రేడ్2 రాత పరీక్షల్లో అర్హత సాధించిన 177 పోస్టుల భర్తీ కోసం ఈ నెల 3వ తేదీ నుంచి అభ్యర్థుల సర్టిఫికెట్లను పరిశీలించి ప్రొవిసనల్ నియామక ఉత్తర్వులను అందజేసే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హెడ్డాఫీస్‌లో జీఎం పర్సనల్ కే.బసవయ్య 22 మంది అభ్యర్థులకు ప్రొవిసనల్ నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ... మొత్తం 177 పోస్టులకు గాను 3వ తేదీ నుంచి శుక్రవారం వరకు 135 మంది అభ్యర్థులకు ప్రొవిసనల్ నియామక ఉత్తర్వులను అందజేశామని అన్నారు. మిగిలిన అభ్యర్థులు ధృవీకరణ పరిశీలనలో ఉన్నవి అని, సరైన పత్రాలు ఇచ్చినచో వారికి కూడా ప్రొవిసనల్ నియామక ఉత్తర్వులను అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం పర్సనల్ శ్రీనివాసరావు, డీజీఎం వేణుగోపాలరావు, పర్సనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ, డీవైపీఎంలు నాగేశ్వరరావు, సంతోష్‌కుమార్, సుశీల్‌కుమార్, శివకుమార్‌లు పాల్గొన్నారు.

## 13 మందితో గణేష్ టెంపుల్ రెనోవేషన్ కమిటీ నియామకం

**- అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**

*కొత్తగూడెం, అక్టోబర్ 6 - (ప్రభాతవార్త):*

కొత్తగూడెం పట్టణం శ్రీ విజయవిఘ్నేశ్వర స్వామి దేవస్థానంలో 5.10.2023 నుంచి ఆరు నెలల కాలపరిమితికి 13 మంది సభ్యులతో రెనోవేషన్ కమిటీ (పునరుద్ధరణ కమిటీ)ని రాష్ట్ర దేవాదాయ శాఖచే నియమించారు. ఇందులో భాగంగా శుక్రవారం కమిటీ సభ్యులందరూ స్వామివారిని దర్శించుకున్నారు. తదుపరి ఆలయ అర్చకులు వారికి ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు నూతన కమిటీ సభ్యులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు బేల్‌సింగ్ పర్యవేక్షణలో ఆలయ ఈవో సులోచన, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు. కమిటీ సభ్యులుగా తాటివల్లి శంకర్‌బాబు, బోగా రవికుమార్, సుబ్బారావు నాగేందర్, గౌరు వెంకటేశం, పితాని సత్యనారాయణ, మోదెం మోహన్‌రావు, పల్లపోతు ప్రేంసాయి, తవ్వ సత్యవాణి, గొల్ల శ్రీనివాస్, మేకల నాగబాబు, పోలంపల్లి సురేందర్, సొప్పరి సుధాకర్, బండాల కృష్ణ ఉన్నారు.



# మొర్రేడువాగుకు సైడ్‌వాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన



*లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 6 - ప్రభాతవార్త:* మండలంలో మొర్రేడువాగుకు ఎడమవైపున కొత్తగూడెం - భద్రాచలం హైలెవల్ బ్రిడ్జి పైన, కింది వైపు వాగు ఒడ్డు కోతకు గురి కాకుండా రూ.35 కోట్లతో వాల్ నిర్మాణానికి శుక్రవారం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ప్రతీ ఏడాది వర్షాల వల్ల వచ్చే వరదలతో మండలంలోని సంజయ్‌నగర్, ప్రశాంతినగర్ గ్రామ పంచాయతీలు కోతకు గురై ప్రజలు నష్టపోతున్నారని, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఇటీవల సీఎం కేసీఆర్‌తో చర్చించగా ఆయన వెంటనే స్పందించారన్నారు. సైడ్‌వాల్ నిర్మాణానికి రూ.33.50 కోట్లను మంజూరు చేశారని, పనులను త్వరితగతిన ప్రారంభించాలని ఆయన అధికారులను ఆదేశించారు. వనమా రాఘవేందర్‌రావు, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కాపు సీతాలక్ష్మీ, ఎంపీపీలు బదావత్ శాంతి, భూక్యా సోనా, జెడ్పీ సీఈవో విద్యాలత, మున్సిపల్ కమిషనర్ రఘు, ఎంఆర్‌వో, ఎంపీడీవో, ఎంపీవో, ఇరిగేషన్ ఈఈ అర్జున్, పంచాయతీరాజ్ డీఈ, ఏఈ టీపీవో ప్రభాకర్, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, ఉర్దూఘర్ కమిటీ చైర్మన్ అన్వర్‌పాషా, బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జేవీఎస్ చౌదరి, సొసైటీ వైస్ చైర్మన్ కూచిపూడి జగన్, ఎంపీటీసీలు కొల్లు పద్మ, బాబురావు, భూక్యా రుక్మిణి, సర్పంచ్‌లు తాటి పద్మ, భూక్యా పద్మ, రెడ్డి, బలరాం నాయక్, ఉప సర్పంచ్ లగడపాటి రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




## గంజాయి అక్రమ రవాణా కేసులో ముగ్గురికి జైలుశిక్ష

*కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 6 - ప్రభాతవార్త:* గంజాయి అక్రమ రవాణా కేసులో ముగ్గురికి కఠిన కారాగార శిక్ష విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా జడ్జి ఎం.శ్యాంశ్రీ తీర్పు చెప్పారు. భద్రాచలం టౌన్ ఎస్సై బి.మహేష్ తమ సిబ్బందితో 26.7.2022న ఫారెస్టు చెక్‌పోస్టు వద్ద వాహన చెకింగ్ చేస్తుండగా సిల్వర్ కలర్ ఇన్నోవా కారు నంబర్ టీఎస్ 10-6667 కారులో హైదరాబాద్ పాత హఫీజ్ పేటకు చెందిన బర్ల శ్రీకాంత్, ఈర్ల అనిరుద్, తవుట వినయ్‌లు, ఒరిస్సా రాష్ట్రం మల్కాజ్‌గిరి జిల్లాలో గుర్తు తెలియని వ్యక్తుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు విక్రయించేందుకు 200.600 కేజీల గంజాయిని తరలిస్తున్నారు. పోలీసులు పట్టుకొని పంచనామా ద్వారా అట్టి గంజాయి ప్యాకెట్లను సీజ్ చేసి అప్పటి భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కే.వినోద్‌కు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్నారు. అప్పటి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ టి.స్వామి దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఏడుగురు సాక్షుల విచారణ తర్వాత పై ముగ్గురికి ఒక్కొక్కరికి 12 సంవత్సరాలకఠిన కారాగారశిక్షతో పాటు రూ.లక్ష జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ రావి విజయకుమార్ వాదించారు. లైజన్ ఆఫీసర్ హరిగోపాల్, భద్రాచలం కోర్టు డ్యూటీ ఏఎస్సై గంజి శశిధర్‌లు సహకరించారు.

## ఏడవ రోజుకు చేరిన శాంతియుత సమ్మె

*లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 6 - ప్రభాతవార్త:*



ఈ పంచాయతీ టెక్నికల్ వింగ్ శాంతియుత సమ్మె శుక్రవారం ఏడవ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు లక్ష్మీదేవిపల్లి ఎంపీపీ భూక్యా సోనా, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బలరాం నాయక్, పంచాయతీ కార్యదర్శులు, అశ్వాపురం మండలం పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్, చుంచుపల్లి మండల పంచాయతీ కార్యదర్శులు ఈ సమ్మెకు సంఘీభావం తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఈ శాంతియుత సమ్మె జిల్లా కేంద్రంలో కూడా కొనసాగుతోంది.

## సీతమ్మతో బంతుకమ్మ సంబురాలు

*కొత్తగూడెం మున్సిపాలిటీ, అక్టోబర్ 6 - ప్రభాతవార్త:* తెలంగాణలో కన్నుల పండుగగా నిర్వహించుకునే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ప్రతీ ఏటా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మహిళలకు బతుకమ్మ చీరెల పంపిణీ కార్యక్రమం కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ ఆధ్వర్యంలో పండుగ వాతావరణంలో జరిగింది. సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అనేక కార్యక్రమాల్లో బతుకమ్మ చీరెల పంపిణీ కార్యక్రమం వల్ల పేదింటి మహిళలు పండుగ రోజున కొత్త చీరె ధరించుకునే అవకాశం కలినపంచడంతో పాటుగా చేనేత కార్మికులకు చేతినిండా ఉపాధి కల్పించి కార్మికుల జీవితాలలో కాంతులు నింపుతున్న సీఎం కేసీఆర్ కార్యక్రమాలు దేశంలోని అన్ని రాష్ట్రాలకు మార్గదర్శకంగా నిలిచాయన్నారు. ఈ సందర్భంగా బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు.



## డస్ట్ ఇబ్బందులను తొలగించాలి

*కొత్తగూడెం, అక్టోబర్ 6 - ప్రభాతవార్త:* రుద్రంపూర్‌లో నిర్మిస్తున్న క్వార్టర్లు, రెస్క్యూ స్టేషన్ వద్ద నిర్మాణంలో ఉన్న క్వార్టర్ల వరకు మట్టి, ఐరన్, కంకర, సిమెంట్, సెంట్రింగ్ వస్తువులను, రెడీమిక్స్ కాంక్రీట్ సంబంధించిన లారీలు, ట్రాక్టర్ల, వాహనాల వద్ద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, డస్ట్ ఇబ్బందులు తొలగించాలని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ కోరారు. ఈ మేరకు ఏరియా జీఎం శాలెంరాజును కలిసి వినతి పత్రాన్ని అందించారు. రుద్రంపూర్, గౌతంపూర్, ధన్బాద్ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు ఎదురొనకంటున్నారని తెలియజేయడంతో దీనిపై జీఎం సానుకూలంగా స్పందిస్తూ డస్ట్ లేవకుండా వాటర్ స్ప్రిట్ పంపిస్తానని హామీ ఇచ్చారు.

## మండలంలో డ్రైడే... పరిశీలించిన ఎంపీవో

*చుంచుపల్లి, అక్టోబర్ 6 - ప్రభాతవార్త:*



ప్రతీవారం జరిగే డ్రైడే కార్యక్రమాన్ని మండల పంచాయతీ అధికారి గుంటి సత్యనారాయణ పరిశీలించారు. రామాంజనేయకాలనీ, విద్యానగర్, గౌతంపూర్ పంచాయతీల్లో జరుగుతున్న పనులను ఎంపీడీవో మందా మంగమ్మతో కలిసి పర్యటించి పర్యవేక్షించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రోడ్లు, డ్రైనేజీలు శుభ్రపర్చాలని, చెత్త సేకరణ ప్రతీ నిత్యం జరగాలని అన్నారు. కార్యదర్శులు ఇందిర, బాబురావు, జ్యోతి పాల్గొన్నారు.

# గూడెం గడ్డపై బీఎస్పీ సమరశంఖం

**- 11న పార్టీ అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ కొత్తగూడెం రాక**

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 6 - ప్రభాతవార్త:* బడుగు, అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కంకణ బద్ధుడైన బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు, పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఈ నెల 11వ తేదీన కొత్తగూడెం విచ్చేయనన్నట్లు బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు.



శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీనియర్ ఐపీఎస్ అధికారిగా ఎన్నో సవాళ్లను, సమస్యలను అధిగమించిన వ్యక్తిగా డాక్టర్ ఆర్ఎస్పీకి అనుభవం ఉందని, ప్రజలకు హక్కుగా రావాల్సిన అనేక సదుపాయాలను అగ్రవర్ణ ఆదిపత్య పార్టీలు నాయకులు బిక్షం వేస్తున్నట్లుగా కలరింగ్ ఇస్తూ ప్రచార పబ్బం గడుపుకుంటున్నారనిఆగ్రహం వ్యక్తం చేశారు. వీటన్నింటికీ చరమగీతం పాడుతూ కొత్తగూడెం గడ్డపై సమరశంఖం పూరించేందుకు విచ్చేస్తున్నట్లు తెలిపారు. ఆర్ఎస్పీ పర్యటన ఈ నెల 11న ఉదయం 10 గంటలకు స్థానిక పాత బస్‌డిపో సెంటర్ నుంచి సూపర్‌బజార్ మీదుగా బస్టాండ్ సెంటర్‌కు చేరుకుంటుందని అన్నారు. అమరవీరుల స్థూపానికి నివాళులర్పించిన అనంతరం కొత్తగూడెం క్లబ్‌లో నాయకులు, కార్యకర్తలు, అభిమా నులతో ఎన్నికల నగారా మోగించ నున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో గంధం మల్లికార్జున్‌రావు, చేనిగారపు నిరంజన్ కుమార్, నాగుల రవికుమార్, సిద్ధంకి మల్లేష్‌లు పాల్గొన్నారు.

## పంచాయతీ నూతన భవనాలు త్వరితగతిన పూర్తి చేయాలి

*చుంచుపల్లి, అక్టోబర్ 6 - ప్రభాతవార్త:* మండలంలోని నందాతండా పంచాయతీలో ట్రైబల్ వెల్ఫేర్ నిధుల నుంచి మంజూరైన పంచాయతీ నూతన భవనం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ బదావత్ శాంతి మాట్లాడుతూ... పంచాయతీకి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నూతన భవనాలను మంజూరు చేయడం ఆనంద దాయకం అని, ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసుకొని పంచాయతీలను ప్రారంభించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, జెడ్పీ సీఈవో మెరుగు విద్యాలత, ఎంపీడీవో మందా మంగమ్మ, ఎంపీవో గుంటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# పౌష్టికాహార లోపాన్ని తగ్గించేందుకు సీఎం అల్పాహార పథకం

**- ప్రారంభించిన ఎమ్మెల్యే వనమా, కలెక్టర్ ప్రియాంక ఆల**

**లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 6 – ప్రభాతవార్త:**

తరగతి గదిలో ఆకలి నివారించడం, పౌష్టికాహార లోపాన్ని తగ్గించేందుకు విద్యార్థులకు సీఎం అల్పాహార పథకం ఎంతో ఉపయోగపడుతుందని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని లక్ష్మీదేవిపల్లి మండలం ఇందిరానగర్‌లోని మండల ప్రాథమిక పాఠశాలలో సీఎం అల్పాహార పథకాన్ని ప్రారంభించారు. సమాజంలో విద్యాలయం, దేవాలయం, వైద్యాలయం ఎంతో ప్రసిద్ధమైనవి చెప్పారు. విద్యార్థులకు బంగారు భవిష్యత్తును ప్రసాదించేది విద్యాలయమని, పేద కుటుంబాల విద్యార్థులకు ఈ పథకం వరమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఈ పథకం ద్వారా అల్పాహారం అందించనున్నట్లు చెప్పారు. విద్యార్థులకు ఉదయం రాగి జావ, అల్పాహారం, మధ్యాహ్నం పోషకాలతో కూడిన భోజనం అందిస్తున్నామని, దేశంలో ఏ రాష్ట్రం



అమలు చేయని ఈ పథకాలు మన ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులకు పోషక విలువలున్న ఆహారాన్ని అందించేందుకు సీఎం అలానపహార కార్యక్రమాన్ని చేపట్టినట్లు కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల పరిధిలోని సీఎం అల్పాహార కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. అశ్వారావుపేటలో బీసీ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 55 మంది విద్యార్థులకు, భద్రాచలం తాతగుడి సెంటర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 159 మంది విద్యార్థులు, కొత్తగూడెం నియోజకవర్గంలో లక్ష్మీదేవిపల్లి మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 115 మంది విద్యార్థులు, పినపాక నియోజకవర్గంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో 124 మంది విద్యార్థులు, ఇల్లెందులోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల స్టేషన్ బస్తీలో 45 మంది విద్యార్థులకు మొత్తం 498 మంది విద్యార్థులకు అల్పాహార పథకం అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఈవో వెంకటేశ్వరచారీ, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపీపీ భూక్యా సోనా, సర్పంచ్ పూనెం నాగేశ్వరరావు, సంక్షేమాధికారి విజేత, సీఎం అల్పాహార ప్రత్యేక అధికారి స్వర్ణలత లెనీనా తదితరులు పాల్గొన్నారు.



## రామయ్య భూముల్లో బోర్డులు ఏర్పాటు

**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానానికి చెందిన వివిధ ప్రదేశాల్లోని భూముల్లో దేవస్థాన సిబ్బంది రెవెన్యూ అధికారుల సమక్షంలో శుక్రవారం బోర్డులు ఏర్పాటు చేశారు. గుంటూరు జిల్లా తాడికొండ మండలం పాములపాడు గ్రామం నందు సర్వే నెంబర్ 381/ఏ నందు గల భూమి య.3.14 నందు దేవస్థానం భూమిగా తెలుపుతూ బోర్డులు ఏర్పాటు చేశారు. అదేవిధంగా కర్నూలు జిల్లా ఓర్వకల్ మండలం కాల్వ గ్రామం నందు సర్వే నెంబర్ 773/2 నందు గల భూమి య.1.02ను స్వాధీనం చేసుకుని రూ.8వేలు చొప్పున కౌలుకు ఇచ్చారు.

## కిన్నెరసాని జలాల పథకం నా కృషి

**- పట్టణంలో రూ.22 కోట్లతో నూతన మంచినీటి పైప్‌లైన్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే**

**కొత్తగూడెం మున్సిపాలిటీ, అక్టోబర్ 6 – ప్రభాతవార్త:**

కొత్తగూడెం మున్సిపాలిటీలో గతంలో 1989లో మొట్టమొదటి సారిగా ఎమ్మెల్యే అయిన తర్వాత, కొత్తగూడెం పట్టణానికి మంచినీరు అందించాలనే ఉద్దేశంతో, ఆ నాడు 22 కిలోమీటర్ల దూరంలో ఉన్న కిన్నెరసాని నుంచి పైప్‌లైన్ ద్వారా మంచినీటి పథకాన్ని ప్రారంభించడం జరిగింది. ఆనాటి నుంచి ఈనాటి వరకు అదే పైప్‌లైన్ ద్వారా మంచినీటిని కొత్తగూడెం పట్టణానికి అందిస్తున్నామని, అన్ని పైప్‌లైన్ వేసి సుమారు 30 సంవత్సరాలు అయిన దృష్ట్యా అక్కడక్కడ లీకేజీలు కావడంతో ప్రజలకు నీటి కష్టాలు ఏర్పడ్డాయన్నారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని సీఎం కేసీఆర్‌తో



మాట్లాడి నూతన పైప్‌లైన్‌కు టెండర్లు కూడా పిలవడం జరిగిందని, శుక్రవారం నాడు అట్టహాసంగా రేగళ్ల క్రాస్‌రోడ్ దగ్గర పైప్‌లైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రవేఖర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, లక్ష్మీదేవిపల్లి ఎంపీపీ భూక్యా సోనా, మున్సిపల్ కమిషనర్ రఘు, మున్సిపల్ డీఈ రవి, డీపీవో ప్రభాకర్, పబ్లిక్ హెల్త్ డీఈ ఏఈలు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## గుర్తింపు సంఘం ఎన్నికల్లో నామినేషన్‌దాఖలు చేసిన ఏఐటీయూసీ

**కొత్తగూడెం, అక్టోబర్ 6 – ప్రభాతవార్త:**

సింగరేణిలో ఈ నెల 28వ తేదీన జరిగే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో పోటీ చేయడానికి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ హైదరాబాద్‌లోని డిప్యూటీ చీఫ్ లేబర్ కమీషనర్ కార్యాలయంలో నామినేషన్ దాఈఖలు చేయడం జరిగిందని ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని డిప్యూటీ చీఫ్ లేబర్ కమీషనర్ కార్యాలయం వద్ద ఆయన యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్‌తో కలిసి మాట్లాడారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి ఆరు సంవత్సరాలు గడిచినా ఏఐటీయూసీ యూనియన్ సింగరేనిలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని కోరినా నిర్వహించకపోవడం వల్ల ఏఐటీయూసీ ఒంటరిగా హైకోర్టుకు వెళ్లి ఎన్నికలు జరపాలని కేసు వేయడం జరిగిందన్నారు. కోర్టు మూడు నెలల్లో ఎన్నికలు నిర్వహించాలని ఫిబ్రవరిలో తీర్పు ఇచ్చిందని, కానీ యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వ సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరపకుండా ఏమేమో కారణాలు చెప్పి వాయిదా వేస్తే ఏఐటీయూసీ తిరిగి కోర్టుకు వెళ్లి కార్మిక శాఖపై ఒతిడ్డఇ చేయడం వల్లనే ఈ నెల 28న ఎన్నికలు జరిపేందుకు ముందుకొచ్చారన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం మాటలు పట్టించుకోకుండా సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగేందుకు కార్మిక శాఖకు సహకరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూసుఫ్, బాలరాజు, వీఎస్ బోసు, వంగా వెకంట్, ఆళవందార్ వేణుమాధవ్, సోమయ్యలు పాల్గొన్నారు.

## అల్పాహారాన్ని ప్రారంభించిన అదనపు కలెక్టర్



**అశ్వాపురం, అక్టోబర్06, ప్రభాతవార్త.**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు ఉదయం అందజేసే అల్పాహార కార్యక్రమాన్ని శుక్రవారం జగ్గారం పాఠశాలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ విద్యార్థుల పౌష్టికాహార లోపాన్ని నివారించడం, హాజరు శాతం మెరుగుపరచడం, డ్రాపౌట్స్‌ను తగ్గించడం, పిల ్లల సామర్థ్యాన్ని మెరుగు పరిచేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. మెనూ ప్రకారం ప్రతిరోజు పాఠశాల ప్రారంభానికి 45నిమిషాల ముందు అల్పాహారం అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముత్తినేని సుజాత, వైస్ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, జెడ్‌పీటీసీ సూదిరెడ్డి సులక్షణ, జగ్గారం సర్పంచ్ సున్నం రాంబాబు, తహశీల్దార్ ఎం రమాదేవి, ఎంఈఓ వీరస్వామి పాఠశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖమ్మం పట్టణంలో అమానుషం

**మంత్రి పర్యటన పేరుతో రోడ్ మీద చెత్త ఇంట్లో వేసిన వైనం**

**ఫోన్ చేసినా స్పందించని స్థానిక కార్పొరేటర్**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



ఖమ్మం పట్టణంలో గల భక్త రామదాసు కళాక్షేత్రంలో మంత్రి సభ ఉంది అంటూ ఆ పక్కనే ఉన్న గత మూడు రోజులుగా పేరుకుపోయిన చెత్తను తీసి ఎదురుగా ఉన్న మాజీ డీఎంహెచ్ మమతా మెడి కల్ కాలేజ్ అసలు పౌడర్ డాక్టర్ రంగయ్య ఇంటి లోపల ఆవరణ ంలో వేశారు. గతంలో మమత మెడికల్ కాలేజ్‌లో జరిగిన అవమానానికి బయటకు వచ్చేసిన డాక్టర్ రంగయ్య చాలా సందర్భాల్లో గతం తలుచుకుంటూ బాధ పడేవారు. ఎంతో మందికి ఉచిత వైద్యం అందించి పేదల డాక్టర్‌గా గుర్తింపు పొందారు. అటువంటి డాక్టర్ రంగయ్య ఇంటి లోపల కావా లనే చెత్తను పడేస్తున్న తీరు గమనించగలరని, ప్రతి పక్ష నేతలను, ప్రజా సంఘాలను, కమ్యూనిస్టు పార్టీ నాయ కులకు, ప్రతికా, మీడియాలను ఆయన విజ్ఞప్తి చేశారు.

## మహిళలు వృత్తి విద్యా కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి

**- జీఎం పర్సనల్ బసవయ్య**

**కొత్తగూడెం, అక్టోబర్ 6 – ప్రభాతవార్త:**

సింగరేణి కార్పోరేట్ ఏరియాలోని సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం నాడు బాబూక్యాంప్, గాజులరాజం బస్తీ, మధురబస్తీ, ప్యూన్‌బస్తీ, పాత కొత్తగూడెం, గౌతమ్‌నగర్ మహిళలకు ఉచిత బ్యూటీషియన్, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్, టైలరింగ్ శిక్షణా తరగతులను జీఎం పర్సనల్ బసవయ్య ప్రారంభించారు. సింగరేణి ఉద్యోగ కుటుంబ మహిళలు, పరిసర ప్రాంత మహిళలు సింగరేణి సేవా సమితి



ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న వృత్తి విద్యా కోర్సులను సక్రమంగా ఉపయోగించుకొని క్రమం తప్పకుండా హాజరై కోర్సు పూరినత చేసి మంచి శిక్షణ పొంది వృద్ధిలోకి రావాలని కోరారు. ఇందులో భాగంగా బాబూక్యాంప్, గాజులరాజం బస్తీ, మధురబస్తీ, ప్యూన్ బస్తీ, పాత కొత్తగూడెం, గౌతంనగర్ మహిళలకు బ్యూటీషియన్, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్, టైలరింగ్ శిక్షణా తరగతులను ప్రారంభించుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం పర్సనల్ కే. శ్రీనివాసరావు, టి. శ్రీనివాసరావు, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నగర స్వరూపంగా వెంకటాయపాలెం అభివృద్ధి

**- కలెక్టరేట్ రావడం వల్లే భూముల విలువలు పెరిగాయి**

**- త్వరలో జరిగే ఎన్నికలలో రాజకీయాలు చూడొద్దు**

**- తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటే నష్టపోతారు : మంత్రి పువ్వాడ అజయ్**



**రఘునాథపాలెం అక్టోబర్ 06, ప్రభాతవార్త**

రెండేళ్లక్రితం వరకు ఉన్నటువంటి వి వెంకటాయపాలెం గ్రామ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయని నగర స్వరూపంగా అభివృద్ధిలోకి తీసుకువచ్చానని రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం రఘునాథపాలెం మండలం వి వెంకటాయపాలెం గ్రామంలో రు.87.50లక్షలతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ ఈ గ్రామానికి కలెక్టరేట్ రావడం వల్లడిమాండ్ బాగా పెరిగిందని జిల్లాలో ఏ గ్రామం కూడా లేదన్నారు. తద్వారా భూముల విలువలు విపరీతంగా పెరిగాయని ప్రజల ఆస్తులు, ఒక ఎకరం కనీసం రు.30 లక్షల నుండి రు.3కోట్లకు ధర పలకడం చేసిన అభివృద్ధి వల్లే ఫలాలు అందుతున్నాయన్నారు. గడచిన నాలుగు ఏళ్లలో ప్రజలు అడిగిన పనులన్నీ చేసిపెట్టానని వెతికి వెతికినా ప్రజా అవసరాలరీత్యా వారి విన్నపం మేరకు వారి మిగిలిన అభివృద్ధి పనులకు ఉపాధి హామీ నిధుల ద్వారా మరో 50 లక్షలు మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. త్వరలో జరిగే ఎన్నికలలో రాజకీయాలు చూడొద్దు అని తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటే నష్టపోతారని అభివృద్ధిను చూసి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నియోజకవర్గానికి ఏ నిధులు వచ్చినా అధికశాతం గ్రామాలకే ఖర్చు పెట్టానని ఇప్పుడు చేసిన అభివృద్ధికి నాలుగు రెట్లు చేసి చూపిస్తానని నేనుంటేనే ఇది సాధ్యపడుతుందని స్పష్టం చేశారు. రాబోవు ఎన్నికలలో రకరకాల వేషాలతో మాయమాటలకు బోల్తా పడితే నష్టపోతారని వేరే పార్టీవారు ఉంటే ఇవన్నీ మీకు దూరం అవుతాయని ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. ఉపాధిహామీ నిధులు రు.77,50లక్షలతో పూర్తయిన సిమెంట్‌రోడ్లకు ప్రారంభోత్సవం చేశారు. రు.10లక్షలతో యస్‌డియఫ్ కింద 3 అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. ఈ సభలో గ్రామ సర్పంచ్ రావెళ్ల మాధవి, డిసిసిబి ఛైర్మన్ కురాకుల నాగభూషయ్య, జడ్‌పిటిసి మాలోత్ ప్రియాంక, సొసైటీ ఉపాధ్యక్షులు రావెళ్ల శ్రీనివాసరావు, రైతుబంధు సమితి కన్వీనర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుతుంబాక నరేష్, పార్టీ నాయకులు జంగాలశ్రీనివాసరావు, కాపా భూచక్రం, తొలుపునూరి దానయ్య, భూక్య రమేష్, రావెళ్ల వాసు, మద్దినేని వెంకటరమణ అజ్మీరా వీరునాయక్, గుత్త రవి, మండల సిపిఐ కార్యదర్శి శాకమూరి శ్రీనివాసరావు, కుర్రా భాస్కరరావు, పంచాయితీరాజ్ ఇఇ కెవికె శ్రీనివాస్, ఎంపిడివో రఘువరవు రామకృష్ణ తాహాశీల్దార్ లూథర్‌ప్రాన్సిస్, కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి, ఎంపివో శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## అలరించిన డ్రోన్ ప్రదర్శన







**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

ఖమ్మం నగరంలోని ట్యాంక్ బండ్‌పై నిర్వహించిన మెగా డ్రోన్ ప్రదర్శన చూపరులను అలరించింది. మొత్తం 400 డ్రోన్లతో నిర్వహించిన ప్రదర్శన ఆద్యాంతం అత్యద్భుతంగా సాగింది. ఎన్టీఆర్ గార్డెన్స్ చుట్టు దాదాపు 10వేల మందితో కేరింతల మధ్య నందడి చేయగా, సింగర్స్ తన పాటలతో యువతను ఉత్తేజపరిచారు. షోకి ముఖ్యఅతిధిగా హాజరైన రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, వెంట సీపీ విష్ణు ఎస్. వారియర్, నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, నగర మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్స్, అధికారులు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై, షోను తిలకించారు.

## ఆదివాసీలపై చట్టాల అవగాహన కార్యక్రమాన్ని అధికారులు విజయవంతం చేయాలి

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**



**భద్రాచలం, ప్రభాతవార్త :**

ఆర్ఓఎఫ్ఆర్, ఎల్టీఆర్, పిసా చట్టాలపై అవగాహనకు నిర్వహిస్తున్న సమావేశంలో డిఆర్డీఏ, డిపిఒ, సహకార అధికారి, డివిజనల్ పంచాయితీ అధికారులు, తహసిల్దార్లు ఎంపిడివోలు, ఎంపివోలు, సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, పిసా వైస్ ప్రెసిడెంట్స్, సెక్రటరీ మొబలైజర్స్ పాల్గొని అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఐటిడిఏ పిఒ ప్రతీక్ జైన్ తెలిపారు. 7వ తేదీ శనివారం ఉదయం 10గంటలకు భద్రాచలం ఐటిడిఏ కార్యాలయ ప్రాంగణంలోని గిరిజన భవనంలో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమం చట్టాల పట్ల విశేషమైన అనుభవమున్న సీనియర్ న్యాయవాది త్రినాదరావు ఆర్ఓఎఫ్ఆర్, ఎల్‌టిఆర్, పిసా చట్టాల అమలుపై అమూల్యమైన న్యాయ సలహాలు, సూచనలు అందచేస్తారని ఆయన తెలిపారు. జిల్లా పరిధిలోని ఎపిడిఒలు వారి వారి మండలాల పరిధిలోని ఎంపివోలు, సర్పంచులు, గ్రామ కార్యదర్శులకు, పెసా ప్రెసిడెంట్స్, వైస్ ప్రెసిడెంట్స్, పిసా కార్యదర్శులు, పిసా మొబలైజర్స్‌కు ఈ అవగాహన సదస్సు సమాచారం అందించి ఈ సదస్సులో ప్రతి ఒక్కరూ పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

## శిక్షణ తరగతులకు దరఖాస్తు చేసుకోండి

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**



**భద్రాచలం, ప్రభాతవార్త :**

సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ భద్రాచలం ఆధ్వర్యంలో ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలో గల గిరిజన నిరుద్యోగ యువతకు వివిధ శిక్షణ సంస్థల ద్వారా వెబ్ మొబైల్ అప్లికేషన్స్, బ్యూటీషియన్, అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్, సోలార్ టెక్నీషియన్, సీసీటీవీ టెక్నీషియన్, మష్రూమ్ కల్టివేషన్, డైరీ ఫార్మింగ్ , వర్మీ కంపోస్ట్ మేకింగ్ టూవీలర్ మెకానిక్ శిక్షణలను 15రోజుల నుండి రెండు నెలల పాటు ఉచిత భోజన వసతితో నిర్వహించడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. వెబ్ మొబైల్ అప్లికేషన్స్ కోర్సు కొరకు ఇంటర్ లేదా డిగ్రీ 18సంవత్సరాల నుండి 20సంవత్సరాలు మధ్య ఉండాలని, బూటీషియన్ ఎనిమిదో తరగతి పాస్ అయి ఉండాలని 18సంవత్సరాల నుండి 30సంవత్సరాల వరకు ఉండాలని ఈ రెండు కోర్సులకు మహిళలకు మాత్రమే ప్రాధాన్యత ఉందని వైటిసి భద్రాచలంలో శిక్షణ ఉంటుందని, అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్, సోలార్ టెక్నీషియన్ కోర్సులకు ఎస్ఎస్సి లేదా ఐటిఐ చేసి ఉండాలని 18నుండి 30 సంవత్సరాల వరకు వయసు ఉండాలని పురుషులకు మాత్రం ప్రాధాన్యత ఉంటుందని ఈ శిక్షణ బూర్గంపహాడ్‌లో నిర్వహించడం జరుగుతుందని, సీసీటీవీ టెక్నీషియన్, మష్రూమ్ కల్టివేషన్, డైరీ ఫార్మింగ్, వర్మి కంపోస్ట్ మేకింగ్, టూవీలర్ మెకానిక్ కోర్సులకు 5వ తరగతి వరకు పాసై ఉండాలని వయసు 18సంవత్సరాల నుండి 45సంవత్సరాల మధ్యఉండాలని, పురుషులకు, మహిళలకు ప్రాధాన్యత ఉంటుందని, ఆసక్తి గల నిరుద్యోగ గిరిజన యువత విద్యార్హి పత్రాలు, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ, జిరాక్స్ సర్టిఫికెట్లతో ఈనెల 10వ తేదీన ఉదయం 9గంటలకు ఐటీడీఏ భద్రాచలం ప్రాంగణంలో గల యూత్ ట్రైనింగ్ సెంటర్ నందు కౌన్సిలింగ్‌కి హాజరు కావాలని, పూర్తి సమాచారం కొరకు 8143840906,6302608905,918216 6182 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని ఆయన కోరారు.




## రఘునాథపాలెం సిఐగా శ్రీధర్

**రఘునాథపాలెం అక్టోబర్ 06, ప్రభాతవార్త**



రఘునాథపాలెం మండల పోలీస్ స్టేషన్ నూతన సిఐ గా కోటగిరి శ్రీధర్ ను నియమిస్తు ఖమ్మం పోలీస్ కమీషనర్ విష్ణు యస్ వారియర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఖమ్మం నియోజకవర్గం లోని రఘునాథపాలెం పోలీస్‌స్టేషన్ కు సిఐ స్థాయి హోదా కల్పిస్తు తెలంగాణ పోలీస్ శాఖ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఖమ్మం రూరల్ ఎసిపి పరిధి నుంచి ఖమ్మం టౌన్ ఎసిపి పరిధిలోకి ఇకనుండి రఘునాథపాలెం స్టేషన్ బదలాయింపు జరిగింది. ఖమ్మం నగర ట్రాఫిక్ సిఐ గా విధులు నిర్వహిస్తున్న శ్రీధర్ కమీషనర్ ఆదేశాల మేరకు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీధర్ మాట్లాడుతూ ప్రజల భద్రత పరిపాలన సౌలభ్యాన్ని దృష్టిలో పెట్టుకొని శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా తన కర్తవ్యమని స్పష్టం చేశారు. విధి నిర్వహణలో పోలీసులకు అన్ని రాజకీయ పక్షాలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఖమ్మంలో నేడే జేసి మాల్ ప్రారంభం

**ప్రముఖ హీరోయిన్ రీతువర్మ రాక**

**ఖమ్మం,అక్టోబర్ 6, ప్రభాతవార్త :**




ఖమ్మంలో నేడు జేసి మాల్ ఫ్యాషన్ ఫర్ ఆల్ ప్రారంభం కానుంది. ఖమ్మం నగరంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలో అధునాతన హంగులతో నిర్మించిన నూతన జెసి మాల్‌ను ప్రముఖ హీరోయిన రీతువర్మ చేతుల మీదుగా అంగరంగ వైభవంగా ప్రారంభం కానుంది. మునుపెన్నడు చూడని వైరైటీ డిజైన్లు, అదిరిపోయే వస్త్రాలు, ఉమెన్స్‌వేర్, కిడ్స్‌వేర్, మెన్స్‌వేర్ ఆకట్టుకునే విధంగా రూపొందించిన వైరైటీ వస్త్రాలు ఇప్పుడు మన ఖమ్మంలో ఆవిష్కృతం కానుంది.ఈ కార్యక్రమానికి మేనేజింగ్ డైరెక్టర్లు కృష్ణరావు, వెంకటరెడ్డి, నగర ప్రముఖులు హాజరు కానున్నారు.

## అసంపూర్తిగా ఉన్న గృహాలను త్వరితగతిన రిపేర్లు చేయించాలి

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**



ఐటీడీఏ నివాస గృహాల సముదాయాలలో అసంపూర్తిగా ఉన్న గృహాలను త్వరితగతిన రిపేర్లు చేయించి సిబ్బందికి ఉపయోగించుకునే విధంగా సంబంధిత అధికారులు ప్రత్యేక బాధ్యతలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం ఐటీడీఏ ప్రాంగణంలోని అసంపూర్తిగా ఉన్న నివాస గృహాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సంబంధిత అధికారులకు సూచనలు ఇస్తూ ఎంతో వ్యయంతో నివాస గృహాలు ప్రారంభించి అసంపూర్తిగా వదిలివేయడంతో అవి దేనికి పనికి రాకుండా పోతున్నాయని వాటిని రిపేరు చేయించి సిబ్బందికి కేటాయించాలని దానికి సంబంధించిన ప్రతిపాదనలు సంబంధిత అధికారులు తయారుచేసి తనకు సమర్పించాలని వీలైనంత తొందరగా పనులు ప్రారంభించి భవనాలు ఉపయోగంలోకి తీసుకురావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, డిటిఆర్ఓఎఫ్ఆర్ శ్రీనివాస్, హెచ్ ఎన్ టి సి అశోక్ కుమార్, డిఈఇ హరీష్ పాల్గొన్నారు.




# ప్రతి ఇంట్లో ఆనందం అన్ని పండుగలకు ప్రాధాన్యత

## - మణుగూరులో బతుకమ్మ చీరెలు పంపిణీ చేపిన ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే రేగా

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్6:
స్వరాష్ట్రంలో ప్రతి ఇంట్లో ఆనందం వెల్లువిరుస్తుందని, అన్ని పండుగలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత నిస్తుందని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు తహాసీల్దార్ కార్యాలయం ఆవరణంలో ఆడపడుచులకు బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ అని అన్నారు. ప్రతి ఏటా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ చీరెలు అందజేస్తుందని అన్నారు. ఈ



కార్యక్రమంలో ప్రజా ప్రతి నిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

-క్రీడా సామాగ్రి కిట్ల పంపిణీ : మణుగూరు మున్సిపాలిటీలో శుక్రవారం కేసీఆర్ క్రీడా సామాగ్రి కిట్లను ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అందజేశారు. మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి గురజాల గోపి సస్పెండ్

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్6:



పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీ మాజీ మణుగూరు మండల అధ్యక్షులు గురజాల గోపిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ ఆపార్టీ జిల్లా అధ్యక్షులు పోదెం వీరయ్య ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా మైనార్టీ అధ్యక్షులు పఠాన్‌మొహ్మద్ ఖన్ శుక్రవారం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు డాక్టర్ చందా సంతోష్‌కుమార్, తాలూరి చంద్రశేఖర్, పినపాక నియోజకవర్గ కోఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరరావు, పినపాక, కరకగూడెం, అశ్వాపురం, బూర్గంపాడు మండలాల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో మిలాద్-ఉన్-నబి వేడుకలు

మణుగూరు రూరల్,అక్టోబర్ 06 ప్రభాతవార్త:




మణుగూరు మున్సిపాలిటీ పరిదిలోని శేషగిరినగర్ జామే మస్జీద్ సదర్ కమిటీ ఆధ్వర్యంలో ముస్లీం సోదరులు మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు (మిలాద్–ఉన్–నబి) భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మస్జీద్‌లో ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం ముస్లీం మత పెద్దలు,యువకులు,చిన్నారులు ప్రవక్త జెండాలలు చేతబట్టి,మహమ్మద్ ప్రవక్త బోధించిన ప్రవచనలను పాటిస్తూ ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. మహమ్మద్ ప్రవక్త భోదనలు ఆచరిస్తూ ఆయన ఆడుగుజాడల్లో నడవాలని సూచించారు.ఈ ర్యాలీ సురక్షాబస్టాండ్ నుంచి తెలంగాణ చౌరస్తా,అంబేద్కర్ సెంటర్,జామే మస్జీద్ వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో మొయినుద్దీన్, ఇస్మాయిల్, జావిద్‌పాష, ఎండి ఖాసీమ్, ముస్తాఫా, నూరుద్దీన్, సిరజ్,జహూర్, షారుఫ్, చాంద్‌పాష, మౌలాన తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన సర్పంచ్

అశ్వాపురం,అక్టోబర్06,ప్రభాతవార్త.
మండలపరిధిలోని మొండికుంటలో 10లక్షల రూపాయల అంచనా వ్యయంతో పంపన సత్యనారాయణ ఇంటివద్ద నుండి నిర్మించనున్న సీసీరోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం సర్పంచ్ మర్రి మల్లారెడ్డి ప్రారంభించారు.ఈ రోడ్డుతో గ్రామంలో 80శాతం సీసీరోడ్లు పూర్తవుతాయన్నారు. ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్ పాల్గొన్నారు.



## చింతిర్యాల కాలనీలో పశు వైద్యశిబిరం

అశ్వాపురం,అక్టోబర్06,ప్రభాతవార్త.



జిల్లా పశుగణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం చింతిర్యాలకాలనీలో గోపాలమిత్ర నాగరాజు ఏర్పాటుచేసిన ఉచిత పశువైద్యశిబిరంలో మండల పశువైద్యాధికారిణి సరస్వతి ముఖ్య అతిధిగా హాజరై పశువులకు టీకాలు,దూడలకు మేకలకు నట్టలమందు తాగించారు.పశువులను పరీక్షించి కృత్రిమ గర్భధారణ మందులను ప్రవేశింపజేశారు.ఈ కార్యక్రమంలో చింతిర్యాలకాలనీ ఉపసర్పంచ్ వెన్న అశోక్‌కుమార్, వార్డుసభ్యులు వల్లెపోగు రాము,పశువైద్య సిబ్బంది అనిత, సత్యనారాయణ, రాజబాబు,గోపాలమిత్ర సూపర్‌వైజర్ బి లక్ష్మణ్ పాడిరైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## 7వ రోజుకు చేరిన ఈ-పంచాయతీ టెక్నికల్ వింగ్ సమ్మె

అశ్వాపురం,అక్టోబర్06,ప్రభాతవార్త.



రాష్ట్రవ్యాప్తంగా ఈ–పంచాయతీ టెక్నికల్ వింగ్ ఆధ్వర్యంలో శాంతియుతంగా చేపడుతున్న సమ్మె శుక్రవారం ఏడోరోజుకు చేరింది. సమ్మెకు మద్దతుగా లక్ష్మీదేవిపల్లె మండలం ఎంపీపీ,సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు, జిల్లా పంచాయతీ కార్యదర్శులు, అశ్వాపురం, టేకులపల్లి, చుంచుపల్లి మండలాల పంచాయతీ కార్యదర్శులు సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు.సమ్మెలో భాగంగా ఉద్యోగులు మౌనదీక్ష పాటించారు.

## ఆశాకార్యకర్తల సమ్మెకు వ్యకాస సంఘీభావం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :
బూర్గంపహాడ్ ఆశావర్కర్‌లు చేస్తున్న సమ్మెకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు సమ్మె శిభిరాన్ని ప్రారంభించి పూలదండలు వేసి సంఘీభావం తెలిపారు. ఆశావర్కర్‌ల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్ర వ్యాప్త సమ్మెలో తాము కూడా భాగస్వాములు అవుతున్నామని మెడికల్ ఆఫీసర్‌కు ఆశావర్కర్‌లు వివరించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ కనకం వెంకటేశ్వర్లు, తారా దేవి, తిరుపతమ్మ, కృష్ణవేణి, నాగమణి, రాధా రత్నకుమారి, రాజేశ్వరి, వెంకట్, లక్ష్మి, కమల, కారం పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక కేంద్రాన్ని ప్రారంభించిన విప్ రేగా

పినపాక, అక్టోబర్ 06, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని నూతన అగ్ని మాపక కార్యాలయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు రేగా కాంతారావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ఏర్పాటు చేయడం వల్ల మండలంలోని గ్రామాల్లో ఎలాంటి ప్రమాదాలు సంభవించినా వాటిని అరికట్టేందుకు దోహద పడుతుందన్నారు. అనంతరం మండల పరిధిలోని పలు గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుమ్మడి గాంధీ, టిఆర్ఎస్ మండలాధ్యక్షులు సతీష్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ పొనుగోటి భద్రయ్య, పిఏసిఎస్ రవి శేఖర్ వర్మ, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దొడ్డ శ్రీనివాసరెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపిటిసిలు, పార్టీ సీనియర్ నాయకులు దాట్ల వాసుబాబు, బుల్లిబాబు, బెడదా సూరి, కొండేరు రాము, చింతపంటి సత్యం, తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, అగ్నిమాపక శాఖాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తునికాకు బోనస్‌ను వెంటనే చెల్లించాలి -సీపీయం

చర్ల ప్రభాతవార్త :
తునికాకు బోనస్‌ను వెంటనే లబ్ధిదారులకు చెల్లించాలని సీపీయం పార్టీ మండల కార్యదర్శి కారం నరేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పూసుగుప్ప జోన్ కన్వీనర్ దొడ్డి హరి నాగవర్మ నేతృత్వంలో భారీగా గిరిజనులు స్థానిక అటవీ అధికారి కార్యాలయాలన్ని ముట్టడించారు. తునికాకు బోనస్ వెంటనే చెల్లించాలని, గిరిజనుల కష్టాలు తీర్చాలని, పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ పూసుగుప్ప ఆదివాసీలు అటవీ అధికారి కార్యాలయం ఎదుట సుమారు గంటపాటు ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్‌లతో కూడిన మెమోరాండంను చర్ల రేంజర్ ఉపేందర్కు సీపీయం పార్టీ నేతృత్వంలో ఆదివాసీలు అందించారు. సానుకూలంగా స్పదించి రేంజర్ ఉన్నదా అధికారులకు నివేదిక పంపిస్తానని త్వరితగతిన తునికాకు బోనస్ లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో పడే విధంగా చర్యలు చేపడతానని తెలిపారు. చిన్న చిన్న టెక్నికల్ సమస్యల వలన బ్యాంకుల్లో డబ్బులు జమ కావడం లేదని, అందరికి డబ్బులు వస్తాయని, ఎవ్వరూ కూడా కంగారు పడాల్సిన అవసరం లేదని, కొద్దిగా సమన్వయం పాటించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, మండల కమిటీ సభ్యుడు పీ.సమ్మక్క, పూసుగుప్ప మాజీ సర్పంచ్ ఉయిక రామకృష్ణ, పెద్ద ఎత్తున పూసుగుప్ప గిరిజనులు పాల్గొన్నారు.




# ఇల్లెందుకు ప్రభుత్వ ఐటిఐ కళాశాల

### -రూ.11.52 కోట్లతో నిర్మాణానికి ఆదేశాలు జారీ: హరిప్రియ హర్షం

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ఇల్లెందు ఏజెన్సీ ప్రాంతంలో ఐటిఐ కళాశాల ఏర్పాటుకై ఎదురుచూస్తున్న విద్యార్ధుల కళ నెరవేరింది. ఇల్లెందులో ఐటిఐ కళాశాలను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వ్యాలను జారీ చేసింది. అంతే కాదు కళాశాల ఏర్పాటుకు సంబందించి రూ.11.56కోట్ల కేటాయింపులను సైతం చేసింది. ఇల్లెందు ప్రాంతంలో కళాశాల ఏర్పాటైతే ఇల్లెందు ఏజెన్సీప్రాంత విద్యార్ధులకు ఎంతో లాభదాయకమనేది. వాస్తవం వృత్తి విద్యాకోర్సులకు సంబందించి ఇల్లెందు నియోజకవర్గ విద్యార్ధులు సుదూరప్రాంతాలకు వెల్లి చదువుకోవాల్సిన పరిస్థితి. వృత్తి విద్యాకోర్సులపై ఆసక్తి ఉన్నప్పటికీ ఈ ప్రాంతంలో ప్రయివేటు ఐటిఐ కళాశాల మాత్రమే ఉండటంతో వ్యయప్రయాసాలతో తమ ఆసక్తిని మార్చుకున్న సందర్భాలు లేకపోలేవు. చాలా మంది విద్యార్ధులు కొత్తగూడెం, ఖమ్మం వంటి నగరాలకు వెళ్లి ఐటిఐ చేస్తున్న క్రమంలో ఫీజులుకట్టలేక, బయట హాస్టల్లలో ఉండలేక మద్యలోనే మానేసిన సందర్భాలు లేకపోలేవు. ఏజెన్సీ ప్రాంతమైన ఇల్లెందులో నూతన ఐటిఐ కళాశాల ఏర్పాటుతో ఈ ప్రాంత విద్యార్ధులు, విద్యార్ధుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కళాశాలలో ఎలక్ట్రిషియన్, ఫిట్టర్, ఐటీటీ, స్మార్ట్అగ్రికల్చర్, ఫ్యాషన్ డిజైనర్ ఇన్ టెక్నాలజీ, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికిల్ కోర్సులలో ఒక్కో కోర్సుకు 40 మంది చొప్పున మొత్తం 200 మంది విద్యార్ధులకు విద్యాబోదన చేయనున్నారు. ఐటిఐ కళాశాల మంజూరుతో విద్యార్ధి సంఘనాయయకులు సైతం హర్షం వ్యక్తం చేశారు.

**-ఐటిఐ కళాశాల మంజూరుతో ఎమ్మెల్యే హర్షం**

ఇల్లెందులో ఐటిఐ కళాశాల మంజూరు కావడం ఎంతో హర్షమని ఇల్లెందు ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ హరిసింగ్ అన్నారు.



ఏజెన్సీ ప్రాంత విద్యార్ధు లకు ఇబ్బందులు కలగకుండా వృత్తి విద్యాకోర్సుల కళాశాలను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వ్యాలను జారీచేయడం ఈ ప్రాంత విద్యార్ధుల పట్ల ప్రభుత్వంనకు ఉన్న చిత్తశుద్ది మరోసారి రుజువైందన్నారు. ఏజెన్సీ ప్రాంత విద్యార్ధులు సుదూరు ప్రాంతాలకు వెళ్లి ఐటిఐ చేయలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన క్రమంలో ప్రభుత్వం స్పందించి రూ.11.52 కోట్లతో కళాశాలను మంజూరు చేయడం ఆనందంగా ఉందన్నారు.

# డా.రవి ఆధ్వర్యంలో గడపగడపకు కాంగ్రెస్ ప్రచార ర్యాలీ

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

గడపగడపకు కాంగ్రెస్‌లో బాగంగా ఇల్లెందు పట్టణంలో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ స్కీం ప్రచారంను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లేందుకు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్టీ సెల్ ఛైర్మన్, ఇల్లెందు నియోజకవర్గ నాయకులు డా.గుగులోత్ రవి పట్టణంలో భారీ ర్యాలీని నిర్వహించారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ఇల్లెందులో కాంగ్రెస్ పార్టీ గెలుపుకై ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృత ప్రచారం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అందులో బాగంగానే పట్టణంలోని కరెంట్ ఆఫీస్ సెంటర్ నుంచి ప్రధాన రహదారి మీదుగా గోవింద్ సెంటర్ వరకు భారీ ర్యాలీని నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రకటించిన 6గ్యారెంటీ స్కీంలైన



మహిళలకు మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2500, రూ.500లకే గ్యాస్ సిలెండర్, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రైతులకు, కౌలు రైతులకు భరోసా పథకం కింద ఎకరానికి ప్రతి సంవత్సరం రూ.15వేల ఆర్ధిక సహాయం, వ్యవసాయ కూలీలకు రూ.12వేలు, వరిపంటకు రూ.500 బోనస్, గృహజ్యోతి పథకంలో బాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, ఇండ్లులేని వారికి ఇందిరమ్మ పథకంగా బాగంగా వారికి 250గజాల ఇంటి స్థలం, నింటి నిర్మాణం, యువ వికాసం పథకలో బాగంగా విద్యార్ధులకు రూ.5లక్షల విద్యా భరోసాకార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ పాఠశాలల ఏర్పాటు, చేయూత పథకం కింద అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రతి నెల 4వేల ఫించన్, రూ.10లక్షల ఆరోగ్య శ్రీ భీమా పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేస్తామన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బి బ్లాక్ అధ్యక్షులు సమ్రాట్, మాజీ కౌన్సిలర్ ధరావత్ కృష్ణ, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ వైస్ ఛైర్మన్ గోపాల్, పసిక తిరుమల్, అన్నం సత్యనారాయణ, లింగంపల్లి శ్రీనివాస్, ఆనందర్, నాగరాజు, ఈశ్వర్‌గౌడ్, లింగాల జగన్నాథం, ఇబ్రహీం తదితర నాయకులు పాల్గొన్నారు.

## డోర్నకల్ టికెట్ ఆశిస్తున్న

# భూపాల్‌నాయక్ కాంగ్రెస్‌లో ఎప్పుడు చేరారు

### రేవంత్‌రెడ్డి నియోజకవర్గమైతే సరిపోతుందా

ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్

కిసాన్ పరివార్ అనే స్వచ్ఛంత సంస్థను ఏర్పాటు చేసుకుని దానిద్వారా కొన్నికార్యక్రమాలు చేపడుతున్నాని వలసకూలీలకు కేంద్రమైన మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలోని కొడంగల్ నియోజకవర్గంకు చెందిన భూపాల్ నాయక్ డోర్నకల్ సీటుపై అశపడ్డాడు. టికెట్ అశిస్తున్న భూపాల్‌నాయక్ ఈనియోజకవర్గంకు కొత్తగానే పరిచయం అవుతున్నాడు. కొడంగల్‌లో తమ కుటీంబీకులు ఏవ్వరైనా కాంగ్రెస్‌లో ఉండవచ్చు కాని భూపాల్ నాయక్ కాంగ్రెస్ పార్టీలోనే ఉంటే ఇప్పటివరకు పార్టీ కోసం ఏమైనా పనిచేశాడా? లేందటే రేవంత్ రెడ్డి తెలుసుగనుక పార్టీలో చేరకపోయినా టికెట్ తెచ్చుకోవచ్చుననే దీమాతో ఏమైనా ఉన్నాడా ,అయితే జిల్లాలోని నేతలు మాత్రం భూపాల్ నాయక్ కాంగ్రెస్‌లో చేరలేదనేది స్పష్టంగా చెబుతున్నారు.చేరితే కనీసం జిల్లా అద్యక్షుడికైనా సమాచారం ఇవ్వాల్సి ఉంటంది కాని అలాంటి ఏమిలేదు. ఎవ్వరికి తెలియకుండా ఎలా చేరుతాడు అంటే ఇంకా కాంగ్రెస్‌తీర్థం పుచ్చుకోలేదనేది డోర్నకల్ నియోజకవర్గంలోని కాంగ్రెస్‌యశ్రేణుల మాట. అర్థికంగా బలవంతుడు కావచ్చుకాని టికెట్ కావాలి అంటే ముందుగా పార్టీలో అదికూడా జిల్లా నేతల సమక్షంలో జరగాలి అలా జరగలేదు.అంటే సీటుపై అనుమానాలు ఎందుకంటే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి .తుమ్మల నాగేశ్వరరావు, మైనంపల్లిహనుమంతరావు, జూపెల్లి కృష్ణారావు.నారాయణరెడ్డిలాంటి కీలకనేతలు ముందుగా కాంగ్రెస్‌లో చేరిన తర్వాతనే వారికి సీటు గ్యారంటి లబించింది. దేనికైనా ఒక విదానం ఉంటుంది అసలు కాంగ్రెస్‌లోనే చేరకుండా తనకే టికెట్ కావాలని నేరుగా తెలంగాణ ఇన్‌చార్జీ ఠాక్రేను.పిసిసి అద్యక్షుడు రేవంత్ రెడ్డిని కలిసి కోరడం జరిగింది. దీంతోడోర్నకల్ నియోజకవర్గంలో టికెట్ అశిస్తున్నవారి సంఖ్య ముగ్గిరికి చేరింది.గత అనేక సంవత్సరాలుగా కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్న నెహ్రూనాయక్, రామచంద్రునాయక్‌లో ఈ సీటు కోసం తలపడుతున్నారు. అదిష్టానం అశీస్సులు ఈ ఇద్దరిలో ఎవ్వరికి ఉన్నాయో తెలియదు లేదంటే సర్వేఅదారంగా ఏమైనా టికెట్ కెటాయిస్తారోకాని నువ్వానేనా అనే రీతిలో ఈ ఇద్దరి మద్యకొనసాగు తుంది. దీనికి తోడు సురేందర్‌రెడ్డి అశీస్సులు కూడా కీలకమే కాని కొత్తగా ఈ నియోజకవర్గంలో అడుగుపెట్టిన భూపాల్ నాయక్ ఈ నియోజకవర్గంలోని కాంగ్రెస్ నేతలు కొద్దిమంది మాత్రమే ఉండగా అసలు భూపాల్ నాయక్ ఎప్పుడు కాంగ్రెస్ చేరాడు అనేది తెలియాల్సి ఉంది కాంగ్రెస్‌లో చేరిన దాఖాలాలు లేని అతనికి ఏవిదంగా డోర్నకల్ టికెట్ ఇస్తారు.అనేది స్థానికుల సందేహాం, ముందుగా స్వచ్ఛంద సంస్థద్వారా ఏఏకార్యక్రమాలు ఇప్పట్టివరకు చేపట్టారు వలసకూలీల జిల్లానుండి వెనకబడిన జిల్లాకు వచ్చిన భూపాల్ నాయక్ ఇప్పటివరకు ఈ జిల్లాలోని గిరిజనుల అబివృద్ధికి ఏమి చేపట్టారు అనేది కూడా తెలిపితే ప్రజలకు దగ్గర కావచ్చు.కాంగ్రెస్ టికెట్ కోసం ప్రయత్నిస్తున్న తమరు కాంగ్రెస్‌లో ఎప్పుడు చేరారు అనేదానిపై కూడా స్పష్టత ఇవ్వాల్సి ఉంటుంది.

### అల్పాహారం అద్భుత పథకం : ఎమ్మెల్యే హరిప్రియ



ఇల్లందు,అర్బన్,అక్టోబర్06,ప్రబాతవార్త:

ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న పేద విద్యర్థుకలు ఉదయం అల్పాహారం అందించాలనే ఆలోచన అద్బుతమైందని ఇంతటి చక్కని పథకాన్నిఅమలు చేసేందుకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు విద్యార్థులు రుణపడి ఉండాలని ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు.శుక్రవారం పట్టణంలోని20వ వార్డు పరిధిలోని స్టేషన్ బస్తీ ఉర్దు మోడల్ పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని లాంఛనంగ ప్రారంభించారు.ఈ సందర్భంగ ఎమ్మెల్యే మాట్లాడుతూ,పేదప్రజల అభివృద్దే లక్ష్యంగ బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.గతంలో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు సన్నబియ్యంతో మధ్యహన్న భోజనంపథకాన్న తీసుకోచ్చారన్నారు.భవిష్యత్తులో మరిన్ని అద్బుతమైన పథకాలను అందించాలంటే సీఎం కేసీఆర్‌ను మరోసాంరి ముఖ్యమంత్రిని చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు,స్థానిక వార్డు కౌన్సిలర్ మొగిలి లక్ష్మి,విద్యాశాఖ ,మున్సిపల్ శాఖ అధికారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### ప్రకృతి పార్కును ప్రారంభించిన ఎమ్మెల్యే హరిప్రియ



ఇల్లందు,అర్బన్,అక్టోబర్06 ప్రబాతవార్త:

మండలంలోని సుభాష్‌నగర్ పంచాయతీ పరిధిలోని కోరగుట్ట చూట్టు నిర్మించిన ప్రకృతి పార్కును ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ శుక్రవారం ప్రారంభించారు

ఈ సందర్భంగ అమె మాట్లాడుతూ,ప్రజలకు అహ్లాదకరమైన వాతవరణం కలిపించాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ హరితహరం,పట్టణ,పల్లె ప్రకృతివనాలు వంటి కార్యాక్రమాలను నిర్వహించారాన్నరు.నేడు అటవీశాఖ అధ్వర్యంలో సుమారు 270 ఎకరాల మేర ఈ పార్కును ఏర్పాటు చేయటం అభినందని యమన్నారు. దీంతోపాటు పార్కుల్లో అద్బుతమైన,ఆ కర్షనీయమైన, మొక్కలు,వివిధ అకృతులు,వీక్షించేందుక వాహన సదుపాయాన్ని సైతం ఏర్పాటు చేశారన్నారుఈ కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే మొక్కలు నాటి వాహనంలో పార్కు మొత్తన్ని సందర్శించారు.ఈ కార్యమ్రంలో డీఎఫ్‌లో బీమ్లానాయక్,ఎఫ్‌డీఓ వెంకన్న,రేంజర్ నాగేశ్వరరావు ,ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,ఆటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

### పట్టణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా గోచికొండ

ఇల్లందు,అర్బన్,అక్టోబర్6, ప్రబాతవార్త:



తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘాల సంక్షేమ పట్టణ అధ్యక్షుడిగా గోచికొండ సత్యనారయణ నియామకమైయ్యారు.ఈ మేరకు శుక్రవారం అయన నియమాకఉత్తర్యులను అందుకున్నారు.ఈ సందర్భంగ అయన మాట్లాడుతూ,బీసీలు అందరు ఐక్యంగా ఉండి రాబోవు ఎన్నికల్లో మనసత్తా చాటాల్సిన అవసరం ఉందన్నారు.తన ఎన్నికకు సహకరించిన ప్రతిఒక్కరికి ఈసందర్భంగ కృతజ్ఞతలు తెలిపారు.

# సిఎం అల్పాహారాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మెచ్చా

## విద్యార్థినిలకు సైకిల్స్ పంపిణీ

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశపెట్టిన సిఎం అల్పాహార కార్యక్రమాన్ని శుక్రవారం ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ప్రారంభించారు. స్థానిక



బిసి కాలనీలో గల మండల పరిషత్ పాఠశాలలో ఆయన విద్యార్థులకు స్వయంగా వడ్డించి వారితో ఆత్మీయంగా మాట్లాడారు. అదే విధంగా బాలికల ఉన్నత పాఠశాలలోని 16 మంది విద్యార్థినిలకు ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన సైకిల్స్‌ను



పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మెచ్చా మాట్లాడుతూ నేడు ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అన్ని వసతులు, సౌకర్యాలు ఉన్నాయని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నో మార్పులు తీసుకువస్తూ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే విద్యార్థులకు రాగిజావ, మధ్యాహ్నభోజనం, యూనిఫామ్‌లు, పుస్తకాలు, ఇతర వస్తువులను ఉచితంగా అందిస్తుందన్నారు. ఇకపై అల్పాహారంగా కిచిడీ, పొంగల్, ఉప్మా వంటి వాటిని విద్యార్థులకు అందిస్తుందని ఏ విద్యార్థి ఆకలితో ఉండకూడదనే ఉద్దేశ్యంతో కెసిఆర్ ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. బాలికలు పాఠశాలకు రావడానికి గాను ఉచితంగా సైకిల్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ రోజు కొంత మందికి



ఇవ్వగా మిగతావి రెండు రోజుల్లో అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, తహశీల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంఇఓ కృష్ణయ్య, బిఆర్ఎస్ నాయకులు యుఎస్ ప్రకాషరావు, సత్యవరపు సంపూర్ణ, ఐసిడిఎస్ అధికారులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తల రాస్తారోకో



*దమ్మపేట, అక్టోబర్ 06 ప్రభాతవార్త:*

మండల కేంద్రం దమ్మపేటలో శుక్రవారం ఆశా కార్యకర్తలు రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. పలు డిమాండ్‌ల సాధనకై ఆశాలు చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా ప్రధాన సెంటర్‌లో నినాదాలు చేస్తూ ఈ కార్యక్రమం నిర్వహిచారు. ఈ సందర్భంగా సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు ప్రభుత్వం వెంటనే చర్చలకు పిలిచి తమ డిమాండ్‌లను పరిష్కరించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ చాలీ చాలని జీతాలతో కాలం నెట్టుకువస్తున్న ఆశాలను ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ నాయకులు సునీత, శారద, నాగమణి, శ్రీలత, రజని, రమణ, సిపిఎం నాయకులు దొడ్డ లక్ష్మినారాయణ, మోరంపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## 9వ రోజుకు మధ్యాహ్నభోజన కార్మికుల సమ్మె



*అశ్వారావుపేట అర్బన్, అక్టోబర్ 06 ప్రభాతవార్త:*

మద్యాహ్నభోజన కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి 9వ రోజుకు చేరుకుంది. సమ్మె శిబిరం వద్ద మండల అధ్యక్షురాలు పల్లేల నాగదుర్గ మాట్లాడుతూ మాకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని, ప్రతీ పిల్లవాడనికి రూ.15లు ఇవ్వాలని, గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొవ్వాసి పద్మ, కొర్రి చిలకమ్మ, చిచ్చోడి వెంకమ్మ, ఊడ మామిలి, బిర్రం వరలక్ష్మి పాల్గొన్నారు.

దమ్మపేటలో: తహశీల్దార్ కార్యాలయం వద్ద మండలంలోని మద్యాహ్నభోజన కార్మికులు చేస్తున్న సమ్మె 9వ రోజుకు చేరుకుంది. ఈ క్రమంలో మద్యాహ్నభోజన కార్మికులు ఖాళీ ప్లేట్‌లతో తమ నిరసనను తెలియజేశారు. ప్రభుత్వం మా సమస్యలు పరిష్కరించాలని కోరారు. ప్రమాద భీమా, పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని, తంబ్ సిస్టమ్ తీసివేయాలని, యూనిఫామ్‌లు ఇవ్వాలని, ఎలాంటి షరతులు లేకుండా బ్యాంక్‌ల ద్వారా రుణాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్, సరోజిని, ఈశ్వరమ్మ, సత్యవతి, జ్యోతి, ముత్యాలు, కృష్ణవేణి, సుగుణ పాల్గొన్నారు.

## జాస్తిపల్లిలో సిసి రోడ్డు నిర్మాణానికి పూజలు



*కామేపల్లి, అక్టోబర్ 6 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామస్తుల చిరకాల స్వప్ననాన్ని ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నెరవేర్చారు.గ్రామంలోనిగొల్ల బజారులో సుమారు 30సంవత్సరాల నుంచి సీసీ రోడ్డు (కంచర్ల పుల్లయ్య ఇంటి నుండి కాట్రాల్ల నర్సింహారావు ఇంటి వరకు) నిర్మించాలని ఎందరో ప్రజా ప్రతినిధులకు, అధికారులకు విన్నవించుకున్నప్పటికి వారు తమ విజ్ఞాపనను ఎవ్వరు పట్టించుకోలేదని,ఎమ్మెల్యే రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతోపాటు శుక్రవారం అట్టి రోడ్డుపనులను ప్రారంభించడం ద్వారా తమ స్వప్నం నెరవేరిందన్నారు.దీంతో ఆ బజార్ వాసులు ఎమ్మెలేకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కాగా సీసీ రోడ్డు మంజూరు కావడం కొరకు ప్రత్యేక చొరవ చూపిన స్థానిక టీఆర్ఎస్ నాయకులు మల్లెంపాటి శ్రీనివాసరావు, జాస్తిపల్లి ఎంపీటీసీ మల్లెంపాటి నర్సింహారావు, ఉప సర్పంచ్ బత్తుల పుల్లయ్యకి కూడా వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మల్లంపాటి శ్రీనివాసరావు,నరసింహారావు మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు కేవలం టీఆర్ఎస్ ప్రభుత్వం ద్వారా మాత్రమే అందుతాయని ప్రజలందరూ కూడా వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు.ప్రజలందరూ గ్రామ అభివృద్ధిలో ఎమ్మెల్యే హరిప్రియ ఎనలేని సేవలందించారని కొనియాడారు.

## కేయూ విద్యార్థిసంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కేటీఆర్‌కు వినతి

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 6 ప్రభాతవార్త :*

కేయూలో పీహెచ్‌డీ ఫలితాల్లో జరిగిన అవినీతి, ప్రతిభ గల విద్యార్థులకుజరిగిన నష్టాన్ని పూర్తి నివేదికతో మడికొండ ఐటీ పార్కులో మంత్రి కేటీఆర్‌ను కలిసి వినతిపత్రంను విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అవినీతి చేసి పీహెచ్‌డీ సీట్లు అమ్ముకున్న విసీ ప్రొ.రమేష్, రిజిస్ట్రార్ శ్రీనివాసరావులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ప్రతిభగల విద్యార్థులకు పీహెచ్‌డీ రెండవ జాబితా లేదా సూపర్ న్యూమరి కోట కింద ప్రతిభ గల విద్యార్థులకు సీట్లు కేటాయించి న్యాయం చేయాలని విద్యార్థి జేఏసీ నేతలు కోరారు. అనంతరం విద్యార్థులపై జరిగిన దాడికి ప్రభుత్వం తరుపున పార్టీ తరుపున విద్యార్థులకు క్షమాపణ చెప్పారు. విద్యార్థులు పెట్టిన డిమాండ్లకు సానకూలంగా కేటీఆర్ స్పందించి మాట్లాడుతూ ఉన్నత విద్యామండలి చైర్మన్ లింబాద్రి, సెక్రటరీ వాకాటి కరుణ ఇంకా ఉన్నతాధికారులతో కమిటీ వేసి వారం రోజుల్లో నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేసి అవినీతి చేసిన అధికారులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థి జేఏసీ చైర్మన్ ఇట్టబోయిన తిరుపతి, జేఏసీ అద్యక్షులు డా.మందా వీరస్వామి, జేఏసీ నాయకులు గుగులోతు రాజునాయక్, మెడ రంజిత్, బొట్ల మనోహర్, ఎండి.పాషా, మాచర్ల రాంబాబు, అంకిల్ల శంకర్, అరెగంటి నాగరాజు, కెతపాక ప్రసాద్, ప్రశాంత్, నాగరాజు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.




## మనమంతా కలిసి పని చేద్దాం



*దమ్మపేట ఏజెన్సీ, అక్టోబర్ 6, ప్రభాతవార్త:*

నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా అధిష్టానం టికెట్టు ఎవరికి కేటాయించినా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులం కలిసి పనిచేద్దామని శుక్రవారం మాజీ సర్పంచ్ అత్తులూరి వెంకట రామారావు నివాసంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆ పార్టీ నాయకులు తీర్మాణించుకున్నారు. ఇటీవల కాలంలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్‌లో చేరిన నాటి నుండి ఎవరి అభిమానులు వారు విడివిడిగా కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఇక నుండి వర్గాలుగా కాకుండా అందరం కలిసి కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ పథకాల మాన్ ఫెస్టో కరపత్రాల ను గడపగడపకు ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్యవంతుల్ని చేద్దామని పిలుపునిచ్చారు. అశ్వారాపేట నియోజకవర్గ అభ్యర్థిగా ఎవరిని నియమించినా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రచారాలను విస్తృతంగా జరపాలని, దానిలో భాగంగానే ముఖ్య నాయకులను కలుసుకొని ఆదివారం దమ్మపేట వినాయక పంక్షన్ హాలులో నిర్వహించే సమావేశానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రతి మండలంలోని నాయకులను కలిసి ఆదివారం నిర్వహించే సమావేశానికి ఆహ్వానించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆళ్లపాటి రామచంద్రప్రసాద్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కెవి. సత్యనారాయణ, గుప్తా రాజా, పోతినేని వెంకట్రావు, ఆడపా రాంబాబు, ఎర్రా వసంతం, మన్యం అప్పారావు, చీకటి శ్రీను, శ్రీరామ ప్రసాద్, ఎంపిటిసీ నాయుడు శ్రీను, తిరువీధుల జేమ్స్, కొయ్యల అచ్యుతరావు, పోతురాజు, పోలయ్య, శంకర్, కృష్ణ, ప్రసాద్, రాధయ్య, కోటి పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తల రాస్తారోకో



*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 6 ప్రభాతవార్త:*

తమ న్యాయమైన డిమాండ్‌ల సాధనకై చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా ఆశా కార్యకర్తలు స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో రాస్తారోకో చేశారు. శుక్రవారం ప్రధాన రహదారిపై బైఠాయించి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు ప్రభుత్వం వెంటనే చర్చలకు పిలిచి వారి యొక్క న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆశ యూనియన్ నాయకులు భారతి, సమత, తిరుపతమ్మ, విష్ణు కుమారి, చిలకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పివైఎల్ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలి

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 06 ప్రభాతవార్త:*

అక్టోబర్ 12, 13 తేదీలలో మహబూబాబాద్‌లో జరిగే ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) రాష్ట్ర 8వ మహాసభలు జయప్రదం చేయాలని మండల నాయకులు కోరారు. శుక్రవారం స్థానిక ప్రజాపంథా కార్యలయంలో పివైఎల్ మండల కమిటీ సమావేశం బాడిస లక్ష్మణరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు వాసం బుచ్చిరాజు మాట్లాడుతూ పాలకవర్గాల తీరుతో సమాజంలో యువత బాధ్యతా రాహితంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. ఈ క్రమంలో జరిగే మహాసభలకు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# ఉద్యమ కారులను పట్టించుకోని బీఆర్ఎస్ నేతలు

కారేపల్లి, అక్టోబర్ 6, ప్రభాతవార్త :

దళితబంధు జాబితాలో తన పేరు రాలేదని ఉద్యమకారుడునైన నాకు తీరని అన్యాయం జరిగిందని కారేపల్లికి చెందిన ఆదర్ల రాధా గోవింద్ శుక్రవారం బస్టాండ్ సెంటర్ తెలంగాణ తల్లి విగ్రహం ముందు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీలో ఇప్పటి వరకు దళిత ఉద్యమకారులను పార్టీలో పట్టించుకున్న నాథుడే లేడన్నారు. పార్టీలో క్రియాశీల సభ్యుడుగా అవుతున్నానని పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ఇప్పటివరకు ఏలాంటి దళిత బంధు పథకం, గృహలక్ష్మీ పథకం రాలేదని వాపోయారు. సింగరేణి మండలంలో దళిత బంధు పథకం కోసం డబ్బులు ఇచ్చిన వారి పేర్లతో దళిత బంధు పథకం వర్తింప చేస్తున్నారని ఆరోపించారు. బంధు పథకం కోసం ధరఖాస్తు పెట్టుకున్న అర్హుడు అయిన తన పేరు లీస్టులో నుండి తొలగించారని, పార్టీ కోసం



చేసిన సేవలు మర్చిపోయారని, దళిత ఉద్యమకారులను గుర్తింపు లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తొలి అభిమానంతో పార్టీలో కొనసాగుతున్న వారెందరో ఉన్నారని, 2001 నుండి ఇప్పటివరకు పార్టీలో కొనసాగుతున్న దళిత బడుగు, బలహీన వర్గాల ఉద్యమకారులను పార్టీ నాయకులు పట్టించుకొని దుస్థితిలో నాయకులు ఉన్నారు. ఆది నుండి పార్టీకి కట్టుబడి ఉన్న దళితులకు దళితబంధు పథకం అందించని పార్టీలు మారి బీఆర్ఎస్ కొనసాగుతున్న నాయకులు వివక్షత చూపుతు పట్టించుకోవడం లేదని, ఇది ఇలాగే కొనసాగితే పార్టీ మనుగడ దెబ్బతినే పరిస్థితి వస్తుందన్నారు. ఇప్పటివరకు దళిత ఉద్యమ కారులను పట్టించుకోకపోవడం సిగ్గుచేటని, ఇప్పటికైనా జిల్లా, రాష్ట్ర నాయకులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టించుకోని దళిత ఉద్యమ కారులను గుర్తించి వారికి దళిత బంధు పథకం వచ్చే విధంగా ఆలోచించి పార్టీ కార్యకర్తలను గుర్తించి న్యాయం చేయాలని తెలంగాణ కోసం తెగించి కేసీఆర్ ఉద్యమం చేసి పోరాడే తెలంగాణ తెచ్చుకున్న ఆయన బాటలోనే నడుస్తూ దళిత ఉద్యమ కారులకు దళిత బంధు పథకం అందే వరకు పోరాట చేసి దక్కించుకుంటామని లేని పక్షంలో మండలంలోని ఉద్యమకారులను సమీకరించి మాకు అందవల్సిన పథకాలు అందే వరకు అవసరమైతే అమరణ నిరాహార దీక్ష చేపడతానని తెలిపారు. ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ ఇతర రాజకీయ పార్టీలు సంఘీభావం తెలిపారు.




## ఏఎన్ఎంలు రాస్తారోకో

కారేపల్లి, అక్టోబర్ 6, ప్రభాతవార్త :

ఖమ్మం, ఇల్లందు రహదారి మార్గంలో గల సింగరేణి మండలం కారేపల్లి క్రాస్ రోడ్ వద్ద శుక్రవారం సెకండ్ ఏఎన్ఎంలు రాస్తారోకో నిర్వహించారు. తమను వెంటనే రెగ్యులేషన్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ రాస్తారోకో చేపట్టారు. దీంతో ఖమ్మం, ఇల్లందు ప్రదాన రహదారి మార్గంలో భారీ సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. దీంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఈ సందర్భంగా సెకండ్ ఏఎన్ఎంలు మాట్లాడుతూ... గతంలో ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా వెంటనే తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఎన్నో రోజులుగా తమ డిమాండ్లను పరిష్కరించాలని అధికారులకు విన్నవించినా... పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. కరోనా సమయంలో ఎన్నో ఇబ్బందులకు లోనై తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వైద్య సేవలు అందిస్తే ప్రభుత్వం మా సమస్యలను పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఈ ఆందోళన కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## సిఎం అల్పాహార పథకం వరం: ఎమ్మెల్యే



వైరా,అక్టోబర్06,ప్రభాతవార్త:

తెలంగాణ విద్యార్ధుల సిఎం అల్పాహార పథకం వరం అని ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ అన్నారు. వైరాలోని స్థానిక కేంద్ర పాఠశాలలో కెసిఆర్ అల్పాహార పథకాన్ని శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా పనిచేస్తున్నాయని, అదేవిధంగా విద్యార్ధులు శారీరకంగా, మానసికంగా ఎదిగేందుకు సిఎం అల్పాహార పథకం దోహదపడుతుందని అన్నారు. ఈ పథకం ద్వారా డ్రాప్ఔట్స్ ను తగ్గించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సత్యప్రసాద్, మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, తహశీల్దార్ కెవి.శ్రీనివాస్, ఎంపిడివో కరుణాకర్‌రెడ్డి, ఎంఈవో కొత్తపల్లి వెంకటేశ్వర్లు, పాఠశాల హెచ్ఎం నాగబత్తిని భాస్కర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బిడికె.రత్నం, కోఆప్షన్ సభ్యులు బీబాసాహెబ్, కర్నాటి హనుమంతరావు పాల్గొన్నారు.

## క్రీడలకు పెద్ద పీఠ వేస్తున్న ప్రభుత్వం: ఎమ్మెల్యే



వైరా,అక్టోబర్06,ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీఠవేస్తుందని వైరా ఎమ్మెల్యే రాములునాయక్ అన్నారు. వైరాలోని ఇండోర్ స్టేడియంలో లాన్ టెన్నీస్, క్రీడా ప్రాంగణం, టెన్నీస్ కోర్టు, వాలీబాల్ కోర్టును ఎమ్మెల్యే రాములునాయక్ కలెక్టర్ గౌతమ్‌తో కలిసి ప్రారంభించారు. క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొదిస్తుందని అన్నారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని వెలికితీయాలని, విద్యార్థులకు చిన్నతనం నుండే క్రీడలపై శిక్షణ ఇప్పించాలన్నారు. ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను వినియోగించుకొని విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, ఎంపిపి వేల్పుల పావని, జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, తహశీల్దార్ శ్రీనివాస్, మున్సిపాల్ కమీషనర్ వెంకటేశ్వర్లు, ఎంఈవో కొత్తపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లంబాడీల ఐక్య వేదిక జిల్లా ఇన్‌చార్జ్‌గా బాలు నాయక్

కారేపల్లి,అక్టోబర్ 6, ప్రభాతవార్త :



బంజారా గిరిజనుల జాతి ఐక్యతకు ఎనలేని కృషి చేస్తున్న బాలునాయక్‌కు లంబాడీల ఐక్యవేదిక లైవ్ 2వ సారి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జ్‌గా నియమించారు. లైవ్ జిల్లా ఇన్‌చార్జ్‌గా 2వసారి నియమకానికి సహకరించిన రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త రమేష్ జాదవ్, గుగులోత్ రాష్ట్ర అధ్యక్షులు డా॥ రాజ్‌కుమార్ జాదవ్‌లకు బాలు నాయక్‌ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. సేవలాల్ మహారాజ్ జయంతి, శీత్లా పండుగ, తీజ్ లాంటి గోర్ ధర్మ పండుగలకు ప్రభుత్వ సెలవు దినాలుగా ప్రకటించాలని, ప్రతి పంచాయితీలో బంజారా భవన్‌ల పేరుతో నిర్మించాలని కోరారు. బాలు నాయక్‌కు మండల ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు, వివిధ సంఘాల నాయకులు, అభిమానులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## అర్హులైన వారికి దళితబంధు ఇవ్వాలని ఆందోళన



వైరా,అక్టోబర్06,ప్రభాతవార్త:

పాలడుగు గ్రామంలో అర్హులైన దళితులకు దళితబంధు పథకం అమలు చేయాలని ప్రధాన రహదారిపై స్థానికులు ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి సిపిఎం, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ . దళితబంధు నిజమైన పేదలకు దక్కడం లేదని, డబ్బులు ఎవరు ఇస్తే వారికి దళితబందు ఇస్తున్నారని, పాలడుగు గ్రామంలో చాలామంది నిరుపేదలు అర్హత కలిగిన వారు ఉన్నప్పటికీ వారికి ఇవ్వకుండా ఆర్థికంగా బలంగా ఉన్నవారికే దళితబందు ఇస్తున్నారని ఆందోళన చేశారు. ఎమ్మెల్యే రాములునాయక్ మంచి చేస్తాడని అందరం కలిసి ఇండిపెండెంట్ అభ్యర్ధిగా గెలిపిస్తే ప్రజలకు న్యాయం చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాములునాయక్ అనుచరులకు ఎవరు డబ్బులు ఇస్తే వారికి దళితబందు ఇవ్వడం పద్ధతికాదని, ఇప్పటికైనా అధికారులు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి లబ్దిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే బియ్యం, నగదు వితరణ



కారేపల్లి, అక్టోబర్ 4, ప్రభాతవార్త :

మండల పరిధిలోని అప్పాయిగూడెం పంచాయితీ తులిస్య తండా గ్రామానికి చెందిన వాంకుడోత్ నందియ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం దశదినకర్మ నిర్వహించారు. వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్, ఇన్‌కమ్ ట్యాక్స్ కమిషనర్ లావుడ్యా జీవన్‌లాల్ ఆదేశానుసారం బీఆర్ఎస్ నాయకులు అజ్మీరా వీరన్న 50కేజీల బియ్యంతో పాటు కొంత నగదును ఆ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వాంకుడోత్ సుక్యనాయక్, బూక్యా కస్న, వాంకుడోత్ సుక్యదేవా, రమేష్, వినయ్, హర్జనాయక్, చిన్న, మంగ్య, భద్రు తదితరులు పాల్గొన్నారు.

## ప్రహరీ గోడ విగ్రహం ఏర్పాటుకు వితరణ



కారేపల్లి,అక్టోబర్ 6, ప్రభాతవార్త :

తన కుమారుడికి కానిస్టేబుల్ ఉద్యోగం లభించిందని తన వంతుగా గ్రామ సమీపంలోని గుడి మైసమ్మ తల్లి గుడి మరమ్మత్తులకు, ప్రహారీగోడ, విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు మాదారం గ్రామానికి చెందిన కుర్ర శ్రీనివాస్ తెలిపారు. మాదారం గ్రామంలో కుర్ర శ్రీనివాసరావు కుమారుడు గౌతంకు కానిస్టేబుల్ ఫలితాల్లో అర్హత సాధించారు. తాను నివసిస్తున్న మాదారం గ్రామ సమీపంలో ఉన్న పురాతన గుడి మైసమ్మ తల్లి గుడి దగ్గర ప్రహరీ గోడ కట్టించేందుకు నిర్మాణ వ్యయం, సుతారి రూ. 1,50వేలు దేవత విగ్రహాన్ని కూడా ఇస్పిస్తానని కాలనీ వాసులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంపెనపల్లి నర్సింహారావు, కుర్ర శ్రీనివాస రావు, తిరుమలగిరి నరేష్, పూనమ్, ఎర్రయ్య, తిరుమలగిరి సురేష్, కల్తీ రామారావు, నాలి మధు, మూతి నగేష్ పాల్గొన్నారు.

## ఇంటింటా దళిత కుటుంబాల సర్వే

### ముగ్గురు జిల్లా అధికారులచే సర్వే ప్రారంభం



సత్తుపల్లి,అక్టోబర్ 06, ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల జీవితాలలో వెలుగులు నింపాలని ప్రయోగాత్మకంగా ప్రవేశ పెట్టిన దళిత బంధు పథకం సత్తుపల్లి నియోజకర్గంలో జిల్లా స్థాయి అధికారులను ప్రభుత్వం నియమించడం జరిగింది. ఈ మేరకు సత్తుపల్లి మండలంలోని దళిత కుటుంబాలను ఎంపిక చేయడానికి గాను మండలానికి ముగ్గురు జిల్లా స్థాయి అధికారులను నియమించారు. ఖమ్మం డిఎఫ్ఓ సిద్దార్ద విక్రమ్ సింగ్, డిఆర్డిఎ విద్యాచందన, జిల్లా ప్లానింగ్ అధికారి ప్రసాద్‌లను ప్రభుత్వం నియమించింది. మండలంలో 21 గ్రామ పంచాయతీలకు గాను, డిఎఫ్ఓ సిద్దార్థ విక్రమ్‌సింగ్‌కు బేతుపల్లి, గంగారం, కాకర్లపల్లి, రామానగరం, తాళ్లమడ, రామ గోవిందాపురం పంచాయతీలను కేటాయించగా, డిఆర్డిఏ విద్యా చందనకు ఎస్.ఎస్. పాలెం, రుద్రాక్షిపల్లి, చెరుకుపల్లి, యాతాలకుంట, కిష్టాపురం, నారాయణపురం, లింగాలపల్లి, రేజర్ల పంచాయతీలను కేటాయించగా, జిల్లా ప్లానింగ్ అధికారి ప్రసాద్‌కు కిష్టారం, తుంబూరు, సిద్దారం గ్రామ పంచాయతీలను కేటాయించడం జరిగింది. వీరికి కేటాయించిన పంచాయతీలలోని దళిత కుటుంబాల వారి కోసం ప్రభుత్వం ఇచ్చిన ఫార్మెట్‌ను పూర్తి చేసే కార్యక్రమంలో శుక్రవారం నిమఘ్నమయ్యారు. ఇంటింటి కుటుంబ సర్వేలో దళితుల దగ్గర అధికారులు ఆధార్ కార్డు, రేషన్, కుల సర్టిఫికెట్లను ఆధారంగా సర్వే కొనసాగిస్తు న్నారు. శుక్రవారం సధాశివునిపాలెంలో డిఆర్డిఏ పిడీవిద్యా చందనకు సర్పంచ్ ఉప సర్పంచ్ తుంబూరు సరస్వతి దామోదర్‌రెడ్డి, కాలినేని వెంకటేశ్వరరావు, పంచాయతీ సెక్రటరీ ఉపేందర్‌లు ఇంటింటి సర్వేలో పాల్గొన్నారు. పై గ్రామ పంచాయతీలలో అధికారులకు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు సర్వేలో పాల్గొన్నారు. ఈ సర్వేలో ఎండిఓ జయరామ్, ఎంపివో కృష్ణలు పాల్గొన్నారు. మండలం మొత్తం ఇంటింట సర్వే ఆదివారం నాటికి పూర్తవు తుందని, ఏ ఏ పంచాయతీలలో ఎ న్ని దళిత కుటుంబాలు ఉన్నాయనేది ఈ సర్వేలో లెక్క తేలుతుందని, అనంతరం గ్రామ సభల ద్వారా లబ్దిదారులను ఈ పథకం కింద ఎంపిక చేయడం జరుగుతుందని శుక్రవారం ప్రభాతవార్తకు ఎంపిడివో జయరామ్ తెలిపారు.

## టైలర్ కుమారుడికి టిఎస్పీ బెటాలియన్ ఉద్యోగం

పెనుబల్లి, అక్టోబర్ 06, ప్రభాతవార్త





పెనుబల్లి అంబేద్కర్ నగర్‌కు చెందిన బుర్రి వెంకటేశ్వరరావు, స్వరూప కుమారుడు బుర్రి వినయ్ కృష్ణ, అదే గ్రామానికి చెందిన రిక్షా కార్మికుడిగా జీవనం సాగిస్తున్న బుర్రి సీతారాములు, మంగమ్మల కుమారుడు బుర్రి శ్రీను లు వీరిరువురు తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన కానిస్టేబుల్ ఫలితాల్లో టిఎస్పీ బెటాలియన్ ఉద్యోగం సంపాదించారు. తల్లిదండ్రులు బుర్రి వెంకటేశ్వరరావు, స్థానిక సెంటర్లో టైలర్‌గా కుటుంబాన్ని పోషిస్తున్నాడు. తల్లి వ్యవసాయ కూలీగా కొనసాగుతున్నారు. వినయ్‌కృష్ణ చిన్నతనం నుంచే ప్రభుత్వ ఉద్యోగం చేయాలని అందులో పోలీస్ ఉద్యోగం చేయాలని కృషి, పట్టుదలతో సత్తుపల్లి జేవీఆర్‌లో బీకాం, డిగ్రీ చదువుకునే రోజుల్లోనే కష్టపడి చదివి, ప్రయత్నం ఆపక నిత్యం గ్రౌండ్ ప్రాక్టిస్, చదువుతూ మొదటి దఫాలోనే దఫాలోనే ఉద్యోగం సంపాదించి తమ తల్లిదండ్రులకు తమ కుటుంబానికి తమ గ్రామానికి మంచి పేరు తీసుకొచ్చాడు.

## ప్రజా సంక్షేమమే మా ధ్యేయం : డా. రాఘుమయి

పెనుబల్లి రూరల్, అక్టోబర్ 06,ప్రభాతవార్త:

మండల పరిధిలోని గట్టుగూడెం గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం డా. మట్టా రాఘమయి ప్రచారం నిర్వహిస్తూ ప్రజా సంక్షేమమే మా ధ్యేయమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మ్యానిఫెస్టోలో పొందు పరిచిన 06 గ్యారెంటీ పథకాల కరపత్రాలను అందజేస్తూ ప్రజలను చైతన్యవంతుల్ని చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహా లక్ష్మీ పథకం ద్వారా ప్రతి మహిళకు రూ. 2500 అందజేస్తామని, మహిళలకు ఒకరిపై ఆధాపడకుండా సొంత ఖర్చులకు ఉపయోగించుకోవచ్చని, రూ. 5 గ్యాస్ బండ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని, ప్రతి మహిళా ప్రయాణించడానికి బస్ చార్జ్ లేకండా ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని, ప్రతి రైతుకు రూ. 2 లక్షలు రుణ మాఫీ చేస్తామని, విద్యార్థులకు రూ 5 లక్షలు ఫీజ్ రియంబర్స్ మెంట్ ఇస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని అన్నారు. ప్రజలంతా కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి కాంగ్రెస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజలంతా సుభిక్షంగా ఉంటారని వివరించారు. గ్రామంలోని ప్రజలంతా నాకు అపూర్వ స్వాగతం పలకడం చాలా సంతోషంగా ఉందన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఈ గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకురాలు బుక్కా కృష్ణవేణి, మండల కాంగ్రెస్ నాయకులు పొట్లపల్లి వెంకటేశ్వరరావు, జెన్నారెడ్డి నర్సింహారెడ్డి, అన్నపురెడ్డి సర్వేశ్వరరావు, రాజ్ కుమార్, చెన్నకేశవ, కనకారావు తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన కల్లూరు విద్యార్థులు

కల్లూరు, అక్టోబర్ 06, ప్రభాతవార్త





తెలంగాణ రాష్ట్ర ఖో ఖో అండర్-17 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా నుండి కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు వడ్లనపు లావణ్య (10వ తరగతి), మారబోయిన పరశురాం (9వ తరగతి) ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి బాల బాలికల పోటీల్లో అద్భుత ప్రదర్శన కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ పోటీలు మహబూబ్‌నగర్ జిల్లా వనపర్తి నందు ఈ నెల 13 నుండి 16వ తేదీ వరకు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనటానికి ఖో ఖో క్రీడ నందు తర్ఫీదు పొందుతున్నారని, వీరి ఎంపిక పట్ల కల్లూరు ప్రభుత్వ ఉన్నత ప్రధానోపాధ్యాయురాలు పత్తిపాటి నివేదిత, కల్లూరు మండల విద్యాశాఖాధికారి దామోదర ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, తోటి విద్యార్థిని విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల వ్యాయామ విద్య విభాగం వ్యాయామ ఉపాధ్యాయుడు పసుపులేటి వీరరాఘవయ్య, పిడి సత్యనారాయణరెడ్డి, కె. రాధాకృష్ణ, విజయకుమారి, రజిత, త్రివేణి, వ్యాయమ ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

## కొంగర మృతిపట్ల సంతాపం





కల్లూరు, అక్టోబర్ 06, ప్రభాతవార్త

మండల పరిధిలోని పాయపూర్ గ్రామానికి చెందిన కొంగర వెంకటేశ్వరరావు మృతిపట్ల సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు డాక్టర్ మట్టా దయానంద్ రాగమయి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు పార్థీవదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎల్లంకి శ్రీనివాసరావు, కోటా రాములు, కోటా నాగేశ్వరరావు, గణేశుల రవి, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి భూక్యా శివ కుమార్ నాయక్, అడపా అనిల్, కెవిఆర్, ఏనుగు సత్యంబాబు, కృష్ణయ్య, ప్రభాకర్ చౌదరి, కోలేటి నాగేశ్వరరావు, భూక్యా వెంకటేశ్వర్లు, సూరి, లక్ష్మయ్య, కళ్యాణపు శ్రీనివాసరావు, పరిమి భరత్, పోలా కృష్ణయ్య, సొసైటి చైర్మన్ పుల్లయ్య, భూక్య కృష్ణ, కొండపల్లి మురళి తదితరులు పాల్గొన్నారు.

కొంగర కోటేశ్వరరావు పార్థీవదేహాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటి మెంబర్ మువ్వా విజయ్‌బాబు సందర్శించి ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు యాసా వెంకటేశ్వరరావు, మట్టూరి జనార్ధన్, పాల్గొన్నారు.

## సాగర్ జలాల విడుదల పట్ల రైతన్నల్లో ఆనందోత్సాహం...

కల్లూరు, అక్టోబర్ 06, ప్రభాతవార్త

శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య చొరవతో శనివారం ఉదయం సాగర్ జలాలు విడుదల పట్ల రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రైతులు ఇబ్బంది పడకుండా ఉండాలనే సంకల్పంతో, కేసీఆర్‌తో చరవాణి ద్వారా సండ్ర మాట్లాడి వెంటనే సాగర్ జలాలు విడుదల చేయాలని వివరించగా కేసీఆర్ ఇరిగేషన్ అధికారులకుఆదేశాలు జారీచేయటం జరిగింది అని సండ్ర తెలిపారు. సండ్రకు ఋణపడి ఉంటామని రైతులు తెలిపారు.

## నిరుపేదలకు అండగా నిలుస్తున్న రాంసింగ్‌నాయక్

గార్ల, అక్టోబర్6 ప్రభాతవార్త:

ఆర్థిక ఇబ్బందుల్లో, రోగాలబారిన పడి మెరుగైన వైద్యం కోసం ఎదురు చూస్తున్నా విషయాన్ని తెలుసుకొని నేనున్నానంటు ఆపదలో ఆర్థికంగా బరోసా ఇస్తు రోగాలబారిన పడి అత్యవసర పరిస్థితుల్లో ఉన్నా మెరుగైన వైద్యాన్ని అందించడానికి ఆర్థికంగా సహకరిస్తున్న పెద్దకిష్టాపురం గ్రామానికి చెందిన విశ్రాంత ఇన్‌కంటాక్స్ అధికారి గంగావత్ రాంసింగ్ నాయక్ నిరుపేదల హృదయాలో నిలుస్తున్నారు. గ్రామంలో ఏపుగా పెరిగిన పిచ్చిచెట్లు 11కెవి విద్యుత్ తీగలకు అడ్డురాగా రైతులు అడగానే కాదనకుండా గురు వారం తన సొంతఖర్చులతో దగ్గర ఉండి డోజర్‌తో తొలగించినందుకు రైతులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# సీఎం బ్రేక్ ఫాస్ట్ 'అదుర్స్'

### ప్రారంభోత్సవంలో

## పిల్లలతో టిఫిన్ తిన్న ఎమ్మెల్యే

సత్తుపల్లి,అక్టోబర్ 06, ప్రభాతవార్త:





ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే చిన్నారులలో తలెత్తే పౌష్టికాహార లోపానికి నియంత్రించే ఉ ద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం ప్రయోగాత్మకంగా ప్రతి నియోజకవర్గానికి ఒక పాఠశాల చొప్పున సీఎం బ్రేక్ ఫాస్ట్ పేరుతో ఈ పథకాన్ని శుక్రవారం అమలు చేస్తుంది. దీనిలో భాగంగా నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లి పాత సెంటర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చిన్నారులతో కలిసి బ్రేక్ ఫాస్ట్‌ని ఆయనే వడ్డించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిత్తు లూరి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో 1 నుండి 10వ తరగతి వరకు చదువుతున్న 20 లక్షల పై బడిన విద్యార్థులకు ఈ పథకం ఉపయోగ పడుతుందనే ఉద్దేశంతో సీఎం ప్రవేశ పెట్టారని ఆయన అన్నారు. పిల్లల్లో పౌష్టికాహార లోపాన్ని నివారించడం కోసం ప్రభుత్వ పాఠశాలలో నమోదు, హాజరును పెంచడం, విద్యార్థుల ఆరోగ్యం, పెరుగులను మెరుగు పరచడం, తల్లిదండ్రులకు వంట భారం తగ్గించడం, విద్యార్థులు బడి మానేయకుండా ఉడటం సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన అల్పాహారం పథకం యొక్క లక్ష్యమని ఎమ్మెల్యే సండ్ర అన్నారు. ఈ పథకాన్ని ప్రవేశ పెట్టిన సీఎం కేసీఆర్‌కు, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో క ల్లూరు ఆర్డీవో అ శోక్ చక్రవర్తి, తహల్దార్ యోగేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, ఎంపిపి దొడ్డా హైమావతి శంకర్‌రావు, మున్సిపల్ కమిషనర్ కె. సుజాత, ఎంఈఓ బి. రాములు, కౌన్సిలర్‌లు ఎ. విజయ నిర్మల, నవచైతన్య సంస్థ అధ్యక్షులు గాదె నర్సింహారెడ్డి, లయన్స్ జిల్లా చైర్మన్ జంగా సత్యనారాయణ, పట్టణ ప్రముఖులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆర్గనైసింగ్ సెక్రెటరీగా అహ్మద్‌ఖాన్

మహబూబాబాద్ ( నెహ్రూసెంటర్ ) అక్టోబరు6 ప్రభాతవార్త:

తెలంగాణ ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటి కన్వీనర్ సయ్యద్ సలీంపాషా మహబూబాబాద్ కు చెందిన అహ్మద్‌ఖాన్‌ను రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీగా నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారిచేశారు. తనను గుర్తించి పదవి ఇచ్చిన కన్వీనర్‌కు, కో కన్వీనర్ సైబాబాకు సహకరించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపాడు. ఈపదవిద్వారా తాను తెలంగాణ అంతటా జెఏసి బలోపేతం కోసం తీవ్రంగా కృషిచేస్తానని అన్నారు.

## వీరోచిత పోరాట ఫలితంగానే అంగన్వాడీల సమస్యలు పరిష్కారం



**కామేపల్లి, అక్టోబర్ 6 (ప్రభాతవార్త):** అంగన్వాడీ టీచర్లు, ఆయాలు గత 23రోజులుగా అలుపెరుగకుండా వీరోచితంగా నిర్వహించిన పోరాటాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి సమస్యలను పరిష్కరించడం జరిగిందని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (ఏఐటీయుసీ) రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ సిహెచ్ సీతామహాలక్ష్మీ, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఏపూరి లతాదేవి, జిల్లా ఉపాధ్యక్షురాలు యు.పద్మ, జిల్లా సహాయ కార్యదర్శి టీ.విజయకుమారి, కామేపల్లి ప్రాజెక్టు ఉపాధ్యక్షురాలు వి.ఆదిలక్ష్మీ అన్నారు.మండల కేంద్రమైన కామేపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు ప్రసంగించారు.5శాతం ఐఆర్, టీచర్లకు రూ. 2లక్షలు, ఆయాలకు రూ. లక్ష మేర ఉద్యోగ విరమణ ప్రోత్సాహకాలు అందించేందుకు మంత్రులు హరీశ్‌రావు, సత్యవతి రాథోడ్ అంగీకరించినట్లు తెలిపారు.అదే విధంగా వేసవి సెలవులు మంజూరు, పీఆర్సీ వేతన సవరణ, బీమా రూ. 2లక్షలు, పెండింగ్ ఇంటి అద్దెలు, గ్యాస్ బిల్లులు, సమ్మె కాలానికి జీతం చెల్లించనున్నారని తెలిపారు.23రోజుల పాటు పోరాడి సర్కార్ పై ఒత్తిడి తెచ్చి సమస్యలను పరిష్కరించుకున్న అంగన్వాడీ టీచర్లు, ఆయాలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.తాము ఎల్లప్పుడూ అంగన్వాడీలకు అండగా ఉంటామని వారి సమస్యల పరిష్కారానికే అనునిత్యం రాజీ లేకుండా పోరాడుతామన్నారు.యూనియన్ కూడా మరింతగా బలోపేతం చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.అంగన్వాడీల సమస్యల పరిష్కార విషయమై సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి పలుమార్లు ఆర్థికమంత్రి హరీష్‌రావు,మంత్రి సత్యవతి రాథోడ్ యూనియన్ నేతలతో చర్చించి పరిష్కరించినందుకు చాడ వెంకటరెడ్డి, మంత్రులు హరీష్‌రావు, సత్యవతి రాథోడ్‌లకు వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో మండల కార్యదర్శి ఎం.లక్ష్మీ, సిహెచ్ రూప్సీ, ఎం.అనసూర్య, కె.లక్ష్మీ, సుమలత, జానకి, బసవమ్మ, పి.సుమలత తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లి డిప్యూటీ తహాశీల్దార్‌గా శంకర్

**కామేపల్లి, అక్టోబర్ 6 (ప్రభాతవార్త):** కామేపల్లి డిప్యూటీ తహాశీల్దార్‌గా ఎన్‌బి శంకర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ పని చేసిన డిప్యూటీ తహాశీల్దార్ రహీం బదిలీపై వెళ్ళడంతో ఆయన స్థానంలో సత్తుపల్లిలో పనిచేస్తున్న శంకర్‌ను నియమించడంతో స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన రెవిన్యూ సేవలను అందించడం జరుగుతుందని అన్నారు.



## బదిలీలలో సెకండరీ గ్రేడ్ టీచర్లకు ఆప్షన్స్‌పెట్టుకోవడానికి గడువు పొడిగించాలి....

**కామేపల్లి, అక్టోబర్ 6 (ప్రభాతవార్త ):** ప్రస్తుతం జరుగుతున్న ఉపాధ్యాయుల బదిలీలలో సెకండరీ గ్రేడ్ టీచర్లకు ఆప్షన్స్ పెట్టుకోవడానికి గడువు పొడిగించాలని కామేపల్లి మండల పీఆర్టీయు అధ్యక్ష కార్యదర్శులు గుడిపూడి శ్రీనివాసరావు, పి.రాములు ప్రభుత్వాన్ని శుక్రవారం కోరారు.రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని వేల మంది సెకండరీ గ్రేడ్ టీచర్లు బదిలీలకు ఆప్షన్స్ ఆన్‌లైన్‌లో నమోదు చేయవలసి ఉన్నందున, సర్వర్ బిజీగా ఉన్నందున గడువులోగా అందరూ ఉపాధ్యాయులు ఆప్షన్స్ పెట్టుకోవడం సాధ్యపడదని పేర్కొన్నారు.ఎన్నో ఏళ్ళ తర్వాత జరుగుతున్న ప్రక్రియ కావటం చేత ఎక్కువ మంది ఉపాధ్యాయులు బదిలీ అయ్యే అవకాశం ఉన్నందున సమయాన్ని పొడిగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఎస్.వెంకటేశ్వర్లు, సీహెచ్ శ్రీకాంత్, ఎల్.బాలాజీ, శశికళాధర్, సుధాకర్‌రెడ్డి, మాలిక, గంగ, జయ తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్‌యు జిల్లా నూతనకమిటీ

**నేలకొండపల్లి, అక్టోబర్ 6 (ప్రభాతవార్త):** పిడిఎస్‌యు జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులుగా జాటోత్ ప్రేమ్‌సింగ్, ఎన్‌వి రాకేష్ ఎన్నికైనారు. ఇటీవల నేలకొండపల్లి నందు జరిగిన పిడిఎస్‌యు జిల్లా మహాసభలలో నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీ ఉపాధ్యక్షులుగా మంద సురేష్, కూస్యోహన్‌రెడ్డి, సహాయ కార్యదర్శులుగా జె.భరత్, గండికోట లక్ష్మణ్, కోశాధికారిగా అరుణ్‌కుమార్, సభ్యులుగా చందు, ధరన్, మాలోత్ బాలు, మామిడాల వెంకటేశు, గోకినేపల్లి నరేష్, రాపోలు కృష్ణ, దుంప కామేష్‌లు ఎన్నికైనారు. ఈ సందర్భంగా సంఘం సమావేశంలో పలు తీర్మానాలు ఆమోదించారు.




## హాస్పిటల్‌లో మందుల కొరతను నివారించండి

**నేలకొండపల్లి, అక్టోబర్ 6 (ప్రభాతవార్త):** నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్‌లో మందుల కొరతను ప్రభుత్వం వెంటనే నివారించాలని యువజన కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ డిమాండ్ చేసారు. శుక్రవారం నేలకొండపల్లి నందు విలేకరులతో జెర్రిపోతుల అంజనీ మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్ నందు పేద ప్రజలకు అవసరమైన మందులు ఏమిలేవని ఆయన చెప్పారు. ఇంజక్షన్‌లు వేసేందుకు సూదులు, ఐవిసెట్‌లు, రిపోర్టు పేపర్‌లు కూడా లేవని ఆయన చెప్పారు. ప్రభుత్వ హాస్పిటల్‌కు వచ్చే రోగులకు సరిపడా మందులు అందుబాటులో లేకుండా పోయాయని ఆయన చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వ వైద్యశాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి అన్ని రకాల మందులను హాస్పిటల్‌లో అందుబాటులో ఉంచాలని ఆయన చెప్పారు.

## మహిళల అభివృద్ధికి సర్కారు పెద్దపీట

### ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్

**కామేపల్లి, అక్టోబర్ 6 (ప్రభాతవార్త):**




రూ.2.70 కోట్లతో సిమెంట్ రోడ్ల నిర్మాణంను కామేపల్లి మండలంలో చేయడం జరిగిందని ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ అన్నారు.రహదారుల అభివృద్ధిలో ఆదర్శవంతంగా నిలవడం జరిగిందని స్పష్టం చేశారు.కామేపల్లి మండల పరిధిలోని కామేపల్లి, ఆర్యేపురం, ఊట్కూర్, హరిశ్చంద్రాపురం, జింకల బంజర, కెప్టెన్ బంజర, మద్దులపల్లి, లాలియాతండా, ముచ్చర్ల, జాస్తిపల్లి గ్రామాల్లో లక్షలాది రూపాయాలతో నిర్మించిన సిమెంట్ రోడ్లను శుక్రవారం లాంఛనంగా ఆమె ప్రారంభించారు.పలు రోడ్లకు శంకుస్థాపనలు కూడా చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి,మౌలిక సదుపాయాల మెరుగుదలకు, గ్రామ సీమల అభ్యున్నతికి ఎనలేని విధంగా సైనికురాలుగా పనిచేయడం జరిగిందన్నారు.రానున్న ఎన్నికల్లో అభివృద్ధి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని,తమ విజయానికి తోడ్పాటును ఇవ్వాలని కోరారు.వచ్చే ఎన్నికల్లో తనను గెలిపించి మరింతగా అభివృద్ధి పనులు చేసుకోవాలని కోరారు.తొలుత కామేపల్లి రైతు వేదికలో మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు.కళ్యాణలక్ష్మీ లబ్ధిదారులకు, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.మండలానికి మంజూరైన 24స్పోర్ట్స్ కిట్లను కూడా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బానోతు సునీత, ఎంపీడీవో కె.విజయభాస్కర్‌రెడ్డి, తహాశీల్దార్ కె.లక్ష్మీ, పీఆర్ ఏఈ పి.వాసు, ఏవో బి.తారాదేవి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, వైస్ ఎంపీపీ అజ్మీర విజయలక్ష్మీ, సొసైటీ అధ్యక్షులు తీర్డాల చిదంబరరావు, కొత్త లింగాల కోటమైసమ్మ ఆలయ కమిటీ ఛైర్మన్ మల్లెంపాటి శ్రీనివాసరావు,ఎంపిటిసీలు ఏపూరి హేమమాలిని,గుగులోత్ గబ్బునాయక్, సర్పంచులు అజ్మీర అర్జున్, జర్పల రామారావు, కోడెం సులోచన, గుంపెనపల్లి అనంతరాములు, పులసం జయమ్మ, జె.లూసీ, ఉప సర్పంచ్లు రాయల లక్ష్మణరావు, ఏపూరి లతాదేవి, అంబటి శ్రీనివాస్‌రెడ్డి, మండల నాయకులు సామా మోహన్‌రెడ్డి, కొనకంచి శంకర్‌రావు, అజ్మీర రాకేష్, అజ్మీర రాందాస్ నాయక్, అజ్మీర రాజునాయక్, కన్నమాల రాంబాబు, గండమాల చందర్‌రావు, అజ్మీర కుమార్, మేదర శ్రీనివాస్, పులసం శ్రీను, బత్తుల పుల్లయ్య,చిప్పలపల్లి పుల్లయ్య,ముప్పాల రాము,కాంట్రాక్టర్ రామల్ల రామూర్తి,పంచాయితీ కార్యదర్శులు పెంద్ర అనిల్‌కుమార్,రవి,బి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.




## సంక్షేమ, అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకోండి: కందాళ



**నేలకొండపల్లి, అక్టోబర్ 6 (ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పనులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి వెల్లడించారు. శుక్రవారం శంకరగిరితండా గ్రామం వద్ద రూ.4కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న శంకరగిరితండా టూ ఆరెగూడెం వయా అమ్మగూడెం వరకు బిటిరోడ్డు నిర్మాణంకు ఆయన శంఖుస్థాపన చేసారు. అలాగే, మూటాపురం గ్రామం నందు పిఎసిఎస్ నూతన కార్యాలయం, గోదాం భవనంను ఆయన ప్రారంభించారు. అంతేకాక, బతుకమ్మ చీరలను ఆయన మహిళలకు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, మూటాపురం పిఎసిఎస్ అధ్యక్షుడు బాగం హేమంతరావు, అమ్మగూడెం సర్పంచ్ గండు సతీష్, మండల రైతుబందు కన్వీనర్ శాఖమూరి సతీష్, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, బెల్లం పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్‌తో బ్యాంక్ అకౌంట్ అనుసంధానం చేసుకోండి



**నేలకొండపల్లి, అక్టోబర్ 6 (ప్రభాతవార్త):** కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ)కు పత్తి అమ్ముకునే రైతులు ఆధార్‌తో బ్యాంక్ అకౌంట్‌ను అనుసంధానం చేసుకోవాలని కూసుమంచి ఏడిఏ ఎస్.విజయచంద్ర వెల్లడించారు. శుక్రవారం ముజ్జుగూడెం గ్రామంలోని రైతువేదిక నందు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో ఏడిఏ ఎస్.విజయచంద్ర మాట్లాడుతూ రైతులకు ఆధార్‌కార్డు లేని పక్షంలో ఆధార్ ధరఖాస్తు చేసిన మీసేవ నెంబర్ లేదా డ్రైవింగ్ లైసెన్స్ లేదా ఏదైనా ప్రూఫ్ ఇవ్వాలని ఆయన చెప్పారు. బయోమెట్రిక్ లేదా ఐరిస్ ద్వారా సిసిఐ వారు కొనుగోలు చేస్తారని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి సంతోష్‌కుమార్, మండల వ్యవసాయ అధికారిణి డి.అరుణకుమారి, ఏఇవో ఎన్.రామకృష్ణ, పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు నిరసన

**నేలకొండపల్లి, అక్టోబర్ 6 (ప్రభాతవార్త):** పత్రికా స్వేచ్ఛ పై కేంద్ర ప్రభుత్వ దాడిని నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు శుక్రవారం నేలకొండపల్లి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు నిరసన కార్యక్రమంను నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ వారు నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పొనుకుల సుధాకర్, నాయకులు గణేష్, మహేష్, చందు, మౌలానా, వినయ్, స్వాతి, శ్రావణి, పావని, రజిత తదితరులు పాల్గొన్నారు.



## ఎక్సైజ్ శాఖ తనిఖీలు

**-భారీ ఎత్తున గంజాయి స్వాధీనం**

**-పలువురు అరెస్టు**

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణంలో శుక్రవారం ఎక్సైజ్ శాఖ ఏఈఎస్ తిరుపతి, ఏఈఎస్ కరం చంద్ ఆధ్వర్యంలో ఎస్‌టీఎఫ్ -డీ టీం, ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం ఖమ్మం, టాస్క్‌ఫోర్స్ కొత్తగూడెం, ఎస్ఎస్‌వో భద్రాచలం బృందాలు పట్టణంలోని పలు ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించగా.. అనుమానస్పదంగా కనిపించిన వారిని ఆపి ఆరా తీశారు. పొంతన లేని సమాధానం చెప్పిన వారిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా వారి వద్ద నుండి నిషేధిత గంజాయి వెలువడింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ .. నిర్మల్ జిల్లాకు చెందిన అస్కె అద్నన్, ఎస్కే అబ్బులు ముంబైకు చెందిన షఫీఫుల్ల ముస్తక్ అహ్మద్‌ఖాన్, ఎస్కే ఆఫతక్ ముస్తక్‌లు కలిసి పోలీసు స్టిక్కర్ కలిగిన స్విఫ్ట్ వీడీఐ కారులో గంజాయిని రవాణా చేస్తున్నారని, వీరికి విచారించగా ఒడిస్సా రాష్ట్రం మల్కానగిరిలో గంజాయిని కొనుగోలు చేసి దానిని ముంబైకు తీసుకెళ్ళి విక్రయిస్తున్నారని ఒప్పుకున్నట్లు తెలియజేశారు. వీరి వద్ద నుండి 80.5 కేజీల ఎండు గంజాయిని రవాణాకు ఉపయోగించిన కారును, 3 మొబైల్ ఫోన్స్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు. అదేవిధంగా అనుమానాస్పదంగా కనిపించిన మరొక వాహనాన్ని ఆపగా పెద్దపల్లికు చెందిన తీగల శశి, దేవి, రవితేజలు ఒడిస్సాలోని మల్కానగిరి నుండి గంజాయిని పెద్దపల్లికి (9.7 కేజీల) ఎండు గంజాయిని యమహా బైక్‌పై రవాణా చేస్తూ చెక్‌పోస్టు వద్ద అధికారులు పట్టుకున్నారని తెలిపారు. వీరి వద్ద నుండి అధికారులు మొబైల్ (2)ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని, పట్టుకున్న మొత్తం గంజాయి విలువ రూ.26,30, ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. ఈ దాడులలో సీఐలు ఎస్కే లతిఫ్ (హైద్రాబాద్), వై.సర్వేశ్వర్ (ఖమ్మం), సీ.హెచ్. నాగేశ్వరరావు (కొత్తగూడెం), ఎస్కే రహీమున్నీసా (భద్రాచలం), ఎస్సైలు అనిల్, మురళి, గౌతమ్, మురళీకృష్ణ, రతన్, హెడ్‌కానిస్టేబుల్‌లు రామకృష్ణ, హబీబ్, అలీం రాథోడ్, కానిస్టేబుల్స్ వెంకట నారాయణ, సుధీర్, హరీష్, వెంకటేష్, విజయ్, సుమంత్, రాజేష్, అన్వర్‌లు పాల్గొన్నారు.

# అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



**- ముఖ్యమంత్రి ఆశీర్వాదంతో పెద్దఎత్తున నిధులు**

**-పనిచేసే సర్కారును ఆదరించాలి**

**- మణుగూరులో రూ.64 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వవిప్ రేగా**



**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్6ః**

అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి పల్లె, పట్టణ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వ భారీగా కోట్లాధిరూపాయాలు ఖర్చుపెట్టిందని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండలం, మున్సిపాలిటీలో విస్తృతంగా పర్యటించి రూ.64కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు నిర్వహించారు. తొలుత మణుగూరు మున్సిపాలిటీలో రోడ్లు, డ్రైన్లు, మున్సిపాలిటీ భవనం తదితర పనులకు శంకుస్థాపనలు. మండలంలో నూతనంగా నిర్మించనున్న రెడ్డి, మున్నూరు కాపు సంఘ కమ్యూనిటీ హాల్స్‌కు శంకుస్థాపనలు చేసి అక్కడ జరిగిన సభలో మాట్లాడుతూ..పినపాక నియోజకవర్గంలో అన్నికులాలకు ఆత్మగౌరవ భవనాలు ఏర్పాటుచేసుకోవడం అభినందనీయమని, ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఆదర్శంగా తీసుకొని కమ్యూనిటీహాల్స్ ఏర్పాటుచేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి కులం ఐక్యంగా ఉండాలని, అన్నికులాలు అభివృద్ధి చెందాలనేదే రాష్ట్రప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఎక్కడాలేని విధంగా పినపాక నియోజకవర్గంలో నూతనంగా కమ్యూనిటీహాల్స్ నిర్మించుకోవడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర స్ఫూర్తిప్రదాత సీఎం కేసీఆర్ ఆశీస్సులతో పినపాకకు పెద్దఎత్తున నిధులు సాధించుకోవడం జరిగిందన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అని రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌పార్టీని భారీమెజార్టీతో గెలిపించాలన్నారు. రాష్ట్రంలో సంక్షేమ ఫలాలు అందరికీ అందుతున్నాయని, ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని, పనిచేసే సర్కారును ఆదరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, సర్పంచ్ రజిత, ఎంపీటీసీ సభ్యులు కనితి బాబురావు, మణుగూరు మండల, పట్టణ బీఆర్‌ఎస్‌పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, కీసర శ్రీనివాసరెడ్డి, వట్టం రాంబాబు, తుంగల చంద్రకళ, రమ, బీఆర్‌ఎస్‌పార్టీ నాయకులు, యువజన సంఘాల నాయకులతో పాటు ఆయా కులసంఘాల నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## పరిమితికి మించి ఆర్‌ఎంపీలు వైద్యం చేయరాదు

**-యాంటీ బయోటిక్ డోసులు ఇవ్వరాదు**

**-పరిమితికి మించి వైద్యం చేస్తే క్రిమినల్ కేసులు**

**-డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో డా.రాజ్‌కుమార్ హెచ్చరిక**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ఆర్‌ఎంపీ వైద్యులు తమ పరిధికి మించి ప్రజలకు వైద్యం చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో డా.రాజ్‌కుమార్ హెచ్చరించారు .దుమ్ముగూడెం సీఐ దోమల రమేష్ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండలంలోని ఆర్‌ఎంపీ గ్రామీణ వైద్యులతో శుక్రవారం ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో డా.రాజ్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ .. ఆర్‌ఎంపీలు నిర్వహించిన ప్రాథమిక చికిత్స గురించి వివరించారు. ఆర్‌ఎంపీలు పరిమితికి మించి వైద్యం చేయరాదని, యాంటీ బయోటిక్ డోసులు ఇవ్వరాదని, క్రిటికల్ కేసులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, లేదా భద్రాచలం ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేయాలని, ఇంజక్షన్‌లు, సెలన్ బాటిల్స్ రోగులకు పెడితే చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని అవసరమైతే కేసులు కూడా పెట్టడానికి వెనుకాడబోమని ఆర్‌ఎంపీ వైద్యులను ఆయన హెచ్చరించారు. అనంతరం పెద్దకమలాపురం గ్రామంలో ఇటీవల ఆర్‌ఎంపీ వైద్యం వికటించి మృతిచెందిన మృతురాలు గొంది శిరీష కుటుంబసభ్యులను ఆయన పరామర్శించారు. ప్రజలు జ్వరాలు సోకితే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్ళాలని ఆయన తెలిపారు. అనంతరం ఆర్లగూడెం గ్రామంలోని మృతురాలు శిరీషకు వైద్యం అందించిన ఆర్‌ఎంపీ క్లినిక్‌ను సందర్శించి శిరీషకు అందించిన వైద్యం గురించి ఆర్‌ఎంపీ వైద్యుడిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆర్లగూడెం గ్రామంలో ఉన్న వెల్‌నెట్ సెంటర్‌ను సందర్శించి సిబ్బంది ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి, సబ్ యూనిట్ అధికారి హనుమంతు, హెచ్ఈవో వీసాల కృష్ణయ్య, హెల్త్ సూపర్‌వైజర్ సాగర్, మలేరియా టెక్నికల్ సూపర్‌వైజర్ రామకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ ధర్మయ్య, పలువురు వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరవ్వాలి

**-చదువుల్లో రాణించాలి**

**-డీఐఈవో సులోచనరాణి**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలను డీఐఈవో బీ.సులోచనరాణి శుక్రవారం అకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలోని పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ .. విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరవ్వాలని, చదువుల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, విద్యార్థులు ఏకరూప దుస్తులు ధరించి కళాశాలకు రావడం అలవాటు చేసుకోవాలని, క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని విద్యార్థులకు తెలిపారు. ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులను చేర్పించిన ప్రతి ఒక్క విద్యార్థి తల్లిదండ్రులకు డీఐఈవో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత సంవత్సరం కళాశాలలో సాధించిన మార్పులను ఉత్తీర్ణత శాతాన్ని విద్యార్థులకు తెలియజేస్తూ అంతకుమించి ప్రతిభను కనపరచాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. కళాశాల పనితీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎల్.వెంకటేశ్వర్లు, పలువురు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలలో మొండి చెయ్యి

**-ప్రభుత్వ పథకాల్లో అధికార పార్టీ నాయకుల నిర్ణయాలే ఫైనల్**

**-కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన, ఆర్డీవోకు వినతి**

**-ఎమ్మెల్యే పొదెం వీరయ్య**



**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పథఖాలు పేద ప్రజలకు ఇవ్వకుండా కేవలం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు వర్తింపజేయడంపై నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యుడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొదెం వీరయ్య, తెలంగాణ స్టేట్ ఎల్ఈఎం కో.ఆర్డినేటర్ డా.అనిల్ పాల్గొని ప్రభుత్వ పథకం పేదలకు చెందాలని ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు.ఈ స ందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. రాష్ట్రంలో అధికారంలో ఉన్నటువంటి బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ పథకాలను పేద ప్రజలకు ఇవ్వకుండా బీఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఇచ్చుకుంటూ అర్హులైన పేద ప్రజలకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని, రాజ్యాంగ బద్ధంగా ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధికి గౌరవం లేకుండా బీఆర్ఎస్ పార్టీ మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు అందరూ జిల్లాలోని అధికారులపై ఒత్తిడి తెచ్చి మరి వారి పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రభుత్వ పథకాలు దోచిపెడుతున్నారని దుయ్యబట్టారు. పేద ప్రజలకు ప్రభుత్వాలు అందుకుండా దోచుకుంటున్న బీఆర్ఎస్ పార్టీ దోపిడి దొంగల ముఠాను తెలంగాణ రాష్ట్రం నుండి తరిమి కొట్టేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సరెళ్ల నరేష్, టీపీసీసీ సభ్యుడు బుడగం శ్రీనివాస్, ఎల్‌డీఎం కో.ఆర్డినేటర్, టీపీసీసీ సభ్యుడు నల్లపు దుర్గాప్రసాద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ డిపార్టుమెంట్ చైర్మన్ చింతిరేల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోగాల శ్రీనివాస్‌రెడ్డి, బలుసు నాగ సతీష్, బంధం శ్రీనివాస్‌గౌడ్, బత్తుల తిరుపతయ్య, దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లంక శ్రీనివాసరావు, చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆవుల విజయ్‌భాస్కర్‌రెడ్డి, వెంకటాపురం మండల అధ్యక్షుడు హుస్సేన్, జిల్లా ఎస్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్, పులిగుండాల సర్పంచ్ సోడి చలపతి, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్‌ఖాన్, యూత్ కాంగ్రెష్ డివిజన్ అధ్యక్షుడు చింతిరేల సుధీర్, కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, ఎస్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షుడు సరెళ్ల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.